సంపుటము – VI
నెం. 1

16 జూలై, 1998.
గురువారము,
(శక సం. 1920),
ఆషాఢం – 25.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక


| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము : వాయిదా తీర్మానముల అనుమతి గురించి. | 1 |
| 2. | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. | 4 |
| 3. | ప్రకటన: ప్యానెల్ ఛైర్మన్ నియామకము గురించి. | 32 |
| 4. | సంతాప తీర్మానములు. | 32 |
| 5. | సభాసమక్షంలో ఉంచిన పత్రములు. | 33 |
| 5. | ప్రభుత్వ బిల్లు: 1998, ఆంధ్రప్రదేశ్ అస్సైన్డ్ భూముల (బదలాయింపు నిషేధం) (సవరణ) బిల్లు. (ప్రవేశపెట్టబడినది) | 34 |


---

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.

1998.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ప్రధాన అధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉపసభాపతి | : శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ పి. చంద్రశేఖర్ |
| | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | డా॥ అబ్దుల్ రెహమాన్, ఎస్. |
| | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ బి.వి. శర్మ |
| | శ్రీ కె. తుల్జానంద సింగ్ |
| ఉప కార్యదర్శులు | : శ్రీమతి. వి. అంజనిబాయి |
| | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | శ్రీ షైకూర్ రెహమాన్ అన్సారి |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ ఆర్. అంజయ్య |
| | శ్రీ సయ్యద్ అహమద్ |
| | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | శ్రీమతి వి. జయకుమారి |
| | శ్రీమతి ఇందిరాగాంధి |
| | శ్రీ పి. కాశిరాజు |
| | శ్రీ కె. హరినారాయణరావు |
| | శ్రీ పి. వెంకటరామారావు |
| | శ్రీ ఎమ్.ఎ. సిద్దిఖీ |
| | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | శ్రీ బి. పద్మారెడ్డి |
| | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| **చీఫ్ రిపోర్టర్** | : శ్రీ ఎస్. రాజ సదారామ్ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదునాల్గవ సమావేశము: మొదటి రోజు)

గురువారము, జూలై 16, 1998

(సభ ఉదయం గం. 9.30 నిముషములకు సమావేశమైనది)

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

సభాకార్యక్రమము

వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

(ప్రతిపక్ష సభ్యులందరూ వారి స్థానాలలో లేచి నిలబడినారు)

శ్రీ పాటూరి రామయ్య (నిడుమోలు):- అధ్యక్షా, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ బాగా క్షీణించిపోయింది. మేము ఆ విషయంపై వాయిదా తీర్మానం యిచ్చాము, దయచేసి ఎలౌ చేయగలరని కోరుతున్నాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించిపోయాయి. విజయవాడ కనకదుర్గమ్మవారి నగలు దొంగలించబడ్డాయి, అదేవిధంగా హత్యలు, అత్యాచారాలు ఎక్కువయ్యాయి, ఈవిషయాలకు సంబంధించి మేము వాయిదా తీర్మానం యిచ్చాము, దయచేసి వాటిని ఎలౌ చేసి చర్చకు అనుమతించాలి.

Mr. Speaker:- I have received four adjournment motions. the first adjournment notice was given by Sri Puvvada Nageswara Rao, Sri Ch. Rajeswara Rao, Sri K. Ramakrishna, Sri V. Satyanarayana, Sri K. Subba Raju, Sri M. Anjaneyulu, Sri Ch. Vittal Reddy with regard to losing of confidence on police department by public in general due to the theft at Kanakadurga Temple in Vijayawada and murder of Edanna, husband of Hussain Bee after the protection is sought by them and also the misterious escape of dead body of Tajuddin, auto driver in Hyderabad. It has been disallowed.

The second adjournment notice was given by Sri P. Janardhan Reddy, Sri Gade Venkat Reddy, Sri J.C. Diwakar Reddy, Sri Kanna Lakshminarayana, Sri M. Kodanda Reddy,

Dr. D.L. Ravindra Reddy, Sri K. Rambhupal Reddy, Sri D. Nagender, Sri T. Jeevan Reddy, Sri N. Varadarajulu Reddy, Sri D.S. Redya Naik, Sri S. Sambaiah, Sri Y.S. Vivekananda Reddy, Sri N. Venkata Rama Raju, Sri K.R. Suresh Reddy, Sri Gudibandi Venkat Reddy, Sri E. Pratap Reddy, Sri M. Sikandani, Sri R. Damodhar Reddy, Sri G. Muddukrishnama Naidu, Sri M. Narsimhulu, Sri Kothakota Prakash Reddy, Sri Devineni Rajasekhar, Sri P. Indra Reddy with regard to the theft in Kanakadurga Temple committed in Vijayawada on 25-04-1998 and demanding for C.B.I., enquiry in view of the divergent statements from the accused, police and Government. It has been disallowed.

The third adjournment notice was given by Sri Paturi Ramaiah, Sri N. Raghava Reddy, Sri J. Venkaiah, Sri M.A. Gafoor, Sri Ch. Raja Reddy, Sri S. Venkata Veeraiah, Sri N. Rammohan Rao, Smt. P. Bharati, Sri K. Ramulu, Sri Kunja Bojji, Sri D. Rajagopal, Sri J. Ranga Reddy, Sri N. Narsimha Reddy, Sri T. Chenchaiah, Sri K. Venkata Narsiah with regard to the deteriorating law and order situation day by day, growing murders, attacks on dalits, atrocities on Women, lock-up deaths and other crimes and the people throughout the State are living under constant fear for their lives and properties. It has been disallowed.

The fourth adjournment notice was given by Sri Asaduddin Owaisi, Sri Mumtaj Ahmed Khan with regard to the failure of law and order in the State viz., riots in Twin Cities, murder of Edanna, Disappearance of Tajuddin dead body and theft of jewellery at Kanakadurga Temple in Vijayawada. It has been disallowed.

(Interruptions)

you can have full discussion tomorrow. I cannot post it for discussion unless the business is finalised by B.A.C.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ముందు ఈ విషయం మీద చర్చ జరగాలి. విజయవాడ కనకదుర్గమ్మవారి నగలు మాయం అయ్యాయి, ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో శవాలు మాయమయ్యాయి హత్యలు కావింపబడిన వ్యక్తుల తలలు మాయమవుతున్నాయి, కాబట్టి ఈరోజు శాంతిభద్రల విషయంపై చర్చ జరగవలసిందే. ఈ రాష్ట్రంలో మహిళలకు, ప్రాణ, మాన రక్షణ లేదు, అటువంటప్పుడు ఈ అసెంబ్లీ ఎందుకు, ఈ సమావేశాలు ఎందుకు?

Mr. Speaker:- Today, B.A.C. will meet imediately after the completion of the session and will finalise the business for the current session.

శ్రీ ఇ. ప్రతాప్‌రెడ్డి (ఆత్మకూరు):- లా అండ్ ఆర్డర్ గురించి డిస్కస్ చేయాలి. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణదశకు చేరుకున్నాయి.

Mr. Speaker:- If you want I will post it for tommorrow but not now, B.A.C., will decide the date and time for the discussion.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా, మేము వాయిదా తీర్మానాలు యిచ్చాం, దయచేసి చర్చకు అనుమతించండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించినందున ఈరోజే ఆ విషయంపై చర్చ మొదలుపెట్టాలి. క్వశ్చన్ అవర్‌ను ప్రక్కకు పెట్టి చర్చ జరుపాలి. విజయవాడ కనకదుర్గమ్మవారి నగలు మాయమయ్యాయి, ఈవిధంగా ఎన్నో సంఘటనలు రాష్ట్రంలో జరిగాయి, వాటన్నింటి గురించి చర్చ జరుపాలి.

Mr. Speaker:- I have no objection to post it in whatever from you desire to discuss. Today, there is no agenda. B.A.C., has to sit and finalise the agenda for the entire session.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఈరోజే చర్చకు చేపట్టండి. జరుగుతున్నటువంటి సంఘటనలపట్ల రాష్ట్ర ప్రజలు భయపడుతున్నారు. శాంతిభద్రలు పూర్తిగా క్షీణించి పోయాయి. 304 నిబంధన క్రింద చర్చ చేపట్టాలి.

Mr. Speaker:- You are senior Members, I cannot help. Unless B.A.C., finalise the agenda I cannot post it for discussion.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- ఇట్ విల్ బి డిస్కస్డ్ అని ఒక్కమాట చెప్పండి సార్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సరిగా లేదు. ఈ విషయంపై పూర్తిగా చర్చ జరుపాలి.

Mr. Speaker:- I will post it for tomorrow in the manner desired by yoy. I have no objectiion.

Sri Asaduddin Owaisi:- BY tomorrow 3, 4 muslims will die in police custody. People have no confidence wth the police.

Mr. Speaker:- You can have full discussion tomorrow. B.A.C., will meet and finalise the Business.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### గిరిజన గ్రామాలలో పాఠశాలల ఏర్పాటు

1-

*4393- శ్రీ చిక్కాల రామచంద్రరావు (తాళ్ళరేవు):- పాఠశాల విద్యాశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్‌లో ఎట్టి పాఠశాల లేకుండా వున్న గిరిజన గ్రామాలెన్ని;

(ఆ) గిరిజన గ్రామాలలో పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ కె.ఇ. ప్రభాకర్):- మహాశయా, 6వ అఖిల భారత విద్యా విషయక సర్వే ప్రకారం, ప్రాథమిక పాఠశాలలు లేనటువంటి 4,276 షెడ్యూలు తెగల నివాస ప్రాంతాలు వున్నాయి.

(ఆ) ప్రభుత్వ (ప్రణాళిక), డిపిఇపి-I, డిపిఇపి-II కార్యక్రమాల క్రింద 300వ కంటె ఎక్కువ జనాభా వున్న షెడ్యూలు తెగల నివాస ప్రాంతాలన్నింటిలో 2360 పాఠశాలలను

ప్రారంభించడమవుతున్నది. డిపిఇపి-II కార్యక్రమం క్రింద, 200 కంటే తక్కువ జనాభా కలిగి, పాఠశాలలు లేనటువంటి అన్ని షెడ్యూలు తెగల నివాస ప్రాంతాలలో స్థానికంగా ఉండే విద్యావంతులైన యువకులతో ప్రత్యామ్నాయ పాఠశాలలను ప్రారంభించడం జరుగుతుంది.

శ్రీ చిక్కాల రామచంద్రరావు:- స్పీకర్ సార్, గౌరవ మంత్రివర్యులు సమాధానం చెబుతూ, 4276 షెడ్యూల్డ్ తెగల నివాస ప్రాంతాలలో పాఠశాలలు లేవనే చెప్పారు. 6వ అఖిల భారత విద్యావిషయక సర్వే ప్రకారం రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలలోగాని, గిరిజన ప్రాంతాలలోగాని లేక యితర ప్రాంతాలలోగాని, హేబిటేషన్స్‌లోగాని మొత్తం ఎన్ని స్కూల్స్ అవసరం అయ్యాయి? అవసరమైన పాఠశాలలను ఎపుడు ప్రారంభిస్తారు? గిరిజన ప్రాంతాలలోని పాఠశాలలకు సంబంధించి ఉపాధ్యాయులను తీసుకున్నప్పటికీ, వారు సరిగా విధులకు హాజరు కానటువంటి పరిస్థితి వుంది, దీనిమీద ప్రభుత్వం వారు ఏమి చర్యలు తీసుకున్నారు? దయచేసి వివరాలు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- అధ్యక్షా, 1991 సెన్సస్ ప్రకారం 4276 షెడ్యూల్డ్ తెగల నివాస ప్రాంతాలలో ప్రాథమిక పాఠశాలలు లేవనే విషయాన్ని గుర్తించడం జరిగింది. అందుకుగాను 2360 స్కూల్స్‌ను యిప్పుడు ప్రారంభించడం జరుగుతోంది. ఈ మధ్యనే ఒక జి.ఓ.ను జారీ చేస్తూ 1112 స్కూల్స్‌ను ప్రారంభించడం జరిగింది. ఇంకా 773 గిరిజన ప్రాంతాలలో స్కూల్స్‌ను ప్రారంభించడం జరుగుతుందని కూడా గౌరవసభ్యులకు తెలియ జేస్తున్నాను.

శ్రీ చిక్కాల రామచంద్రరావు:- రాష్ట్రంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు ఎక్కువగా వున్నాయి, దానికి గౌరవ మంత్రిగారు ఏమి చర్యలు తీసుకున్నారు? కొత్తగా స్కూల్స్‌ను ఎపుడు పెడుతున్నారు? రాష్ట్రంలోని మారుమూలప్రాంతాలల్లో, గిరిజన ప్రాంతాల్లో, హెబిటేషన్లలో లేక యితర కాలనీల్లో మొత్తం ఎన్ని స్కూల్స్‌ను ప్రారంభించ బోతున్నారో దయచేసి తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- అధ్యక్షా , స్కూల్స్ లేని హేబిటేషన్స్ 7210 వున్నాయి. 2360 స్కూల్స్‌ను స్థానికంగా వుండే విద్యావంతులైన యువకులచే ప్రత్యామ్నాయ స్కూల్స్‌గా ఏర్పాటు చేయడం జరుగుతుంది, దీనికి గాను ప్రతి స్కూల్‌కు సంవత్సరానికి రూ. 10 వేలు యివ్వడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సమాధానం చెబుతూ, 4276 షెడ్యూల్డ్ తెగల నివాస ప్రాంతాలలో స్కూల్స్ లేవని చెప్పారు. ఇందులో మైదాన ప్రాంతాల్లో గల గిరిజన గ్రామాలు కూడా చేర్చబడ్డాయా, లేదా? మైదాన ప్రాంతాల్లో ఎన్ని గిరిజన గ్రామాలను గుర్తించారు? ఎన్ని పాఠశాలలను అక్కడ ఓపెన్ చేస్తారు? గతంలో స్పెషల్ టీచర్స్‌ను అపాయింట్ చేసి, గిరిజన ప్రాంతాలలో స్కూల్స్‌ను ఏర్పాటుచేస్తే అవి మూతపడ్డాయి. ఉదాహరణకు వరంగల్ జిల్లాలో 154 గిరిజన

పాఠశాలలు మూతపడ్డాయి. బిల్డింగ్ సౌకర్యం వున్నటువంటి స్కూల్స్ కూడా మూతపడడం జరిగింది. ఆ స్పెషల్ టీచర్స్‌ను రెగ్యులరైజ్ చేసిన తర్వాత కూడా స్కూల్స్ మూతపడ్డాయి. మళ్ళీ వాటిని తెరవడానికి, టీచర్స్‌ను అపాయింట్ చేయడానికి మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? మైదాన ప్రాంతాల్లోగాని, తాండాలలోగాని అయిద వందల నుంచి వెయ్యి వరకు గిరిజన జనాభా వున్నప్పటికీ అక్కడ పాఠశాలలు లేవు. వీటిలో పాఠశాలలను ఓపెన్ చేయడానికి చర్యలు తీసుకుంటారా? మైదాన ప్రాంతాల్లో, తాండాలలో గల గిరిజన గ్రామాలను గుర్తిస్తున్నారా? స్కూల్స్ లేకుండా, విద్యావకాశాలు లేకుండా గిరిజనులు ఏ విధంగా అభివృద్ధి చెందుతారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

9.40 ఉ. శ్రీ కె.ఇ. ప్రభాకర్:- అధ్యక్షా, ఈ 4276 స్కూళ్ళలో షెడ్యూల్డ్ తెగల నివాస ప్రాంతాలు, మైదాన ప్రాంతాలు కూడా చేరి ఉన్నాయి. మొత్తం 2360 స్కూళ్ళు ప్రారంభించబడుతున్నాయి. 200 కంటే తక్కువ జనాభా కలిగినచోట ప్రత్యామ్నాయ స్కూళ్ళను ఏర్పాటు చేయడం జరుగుతుంది. దానికి గాను రూ. 10 వేల గ్రాంటు మంజూరు చేయబడుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- మూతపడిన స్కూళ్ళ విషయం గురించి చెప్పలేదు అధ్యక్షా. వాటిని తెరవడానికి ఎటువంటి ప్రయత్నాలు చేస్తారు?

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- గౌరవసభ్యులు చెప్పినట్లు స్కూళ్ళ మూతపడ్డ విషయం మా దృష్టికి రాలేదు. అటువంటి వాటిని మా దృష్టికి స్పెసిఫిక్‌గా తీసుకువస్తే పరిశీలిస్తాము.

శ్రీ టి. మల్లేష్ (ఆసిఫాబాద్):- అధ్యక్షా, అదిలాబాద్ జిల్లా వంటి వెనుకబడిన జిల్లాలో అత్యధిక జనాభా ఉన్న గిరిజన ప్రాంతాలలోని గిరిజన స్కూళ్ళు మూతపడుతున్నాయి టీచర్స్‌ను రిక్రూట్ చేసినప్పటికీ సంవత్సరం కాలంగా వారికి జీతాలు చెల్లించనందువల్ల టీచర్లు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వారికి జీతాలు చెల్లించడానికి, ఆ స్కూళ్ళను రన్ చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారు?

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ మల్లేష్‌గారికి మనవి చేసేదేమంటే టీచర్లకు జీతాలు చెల్లించనందువల్ల స్కూళ్ళు మూతపడుతున్నాయని చెప్పడం వాస్తవం కాదు. ఇప్పుడు కొత్తగా డి.ఎస్.సి. ద్వారా ఈ ఏరియాలో టీచర్లను రిక్రూట్ చేస్తున్నాము. నేను ఇంతకు మునుపే చెప్పినట్లు స్కూళ్ళు లేనిచోట్ల 200 జనాభా కంటే ఎక్కువ ఉన్న చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- జీతాలు లేవు. జిల్లాలో ఆందోళన ఉంది అధ్యక్షా.

Mr. Speaker:- Please, take your seat. It is not good.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- స్కూళ్ళు మూతపడ్డాయి. టీచర్లు లేరు. ఏదైనా చర్య తీసుకుంటామని చెప్పమనండి అధ్యక్షా.

Mr. Speaker:- Let the other Members ask. I understood your point. The Minister will reply to your question.

శ్రీ పి. పురుషోత్తమరావు (సిరిపూర్):- అధ్యక్షా, ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కొన్ని జిల్లాలలో ప్రత్యేకంగా వెయ్యి రూపాయల జీతంలో స్కూలు టీచర్లను నియమించడం జరిగింది. వారికి ట్రెయినింగ్ ఇచ్చి రెగ్యులరైజ్ చేసి వివిధ ప్రాంతాలకు ట్రాన్స్‌ఫర్ చేయడం వలన సింగిల్ టీచర్స్‌తో నడిచే పాఠశాలల్లో టీచర్ పోస్టులు ఖాళీ అయ్యాయి. సింగిల్ టీచర్లతో నడిచే పాఠశాలలు మూతపడ్డాయి. ఆ మూత పడ్డ పాఠశాలలలో కొన్నింటికి పక్కా బిల్డింగులు కూడా కట్టారు. నాలుగయిదు సంవత్సరాలు ఆ స్కూళ్ళు నడిచాయి. మూతపడ్డ స్కూళ్ళను డి.పి.ఇ.పి. క్రింద ఎందుకు కవర్ చేయలేదని అడిగితే అక్కడ ఐ.టి.డి.ఎ. ఉంది కాబట్టి కవర్ చేయలేదని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకుని స్కూళ్ళు మూతపడ్డ చోట డి.పి.ఇ.పి. క్రింద కవర్ చేసేందుకు స్పెషల్ టీచర్లను రెగ్యులరైజ్ చేసినట్లుగానే డి.పి.ఇ.పి. టీచర్లను రెగ్యులరైజ్ చేసేందుకు ఏమయినా చర్యలు తీసుకుంటారా?

Mr. Speaker:- (addressing the Minsiter for School Education) you reply to the question put by Sri D.S. Redya Naik.

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- గౌరవసభ్యులు డి.పి.ఇ.పి. స్కూళ్ల గురించి అడగడం జరిగింది. స్కూళ్ళు లేనిచోట వారిని డి.పి.ఇ.పి. క్రింద టెంపరరీగా అపాయింట్ చేయడం జరిగింది. మొన్నటి రిక్రూట్‌మెంటులో దాదాపు 34 వేల టీచర్ పోస్టులను నోటిఫై చేయడం జరిగింది. ఈ స్కూళ్ళలో ఇప్పటివరకు ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను వచ్చే ఆగస్టు 1 నుండి 10 లోపల భర్తీ చేయడానికి ప్రభుత్వం అన్ని సన్నాహాలు చేస్తుందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా గౌరవ సభ్యులు శ్రీ రెడ్యానాయక్‌గారు స్కూళ్ళు మూతపడ్డ విషయం గురించి ప్రస్తావించారు. వాటి విషయమై పరిశీలిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(Interruptions from Sri E. Pratap Reddy and Sri D.S. Redya Naik)

Mr. Speaker:- Your leader is on his legs. If this is the situation we can only complete one question in the entire question hour.

శ్రీ పి. పురుషోత్తమరావు:- సార్, బర్నింగ్ ప్రాబ్లం సార్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారికి మీ ద్వారా మనవిచేసేదేమంటే సర్వే చేసిన తరువాత 4276 షెడ్యూల్డ్ తెలగ నివాస ప్రాంతాలలో పాఠశాలలు లేవని చెప్పడం జరిగింది. ఉన్న పాఠశాలల్లో కూడా ఎంతమంది టీచర్లు లేరని అడిగినా దానికి జవాబు చెప్పలేదు. గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలు, టీచర్లు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. టీచర్లు ఎంతమంది లేరని అడుగుతున్నాను? అంతేగాకుండా సెంట్రల్ గవర్నమెంట్ నుండి ఐ.టి.డి.ఎ. క్రింద కోట్లాది రూపాయలు వస్తున్నాయి. ఎంత వచ్చింది? మీ ప్రభుత్వం బడ్జెట్‌లో ఎంత కేటాయించింది? ఎంత ఖర్చు పెట్టింది? అసలు సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చిన డబ్బు ఖర్చు పెట్టారా, లేదా? 1995–96 నుండి 1997–98 వరకు ఎంత ఖర్చు పెట్టారో చెప్పమనండి?

శ్రీ కె.ఇ. ప్రభాకర్:– అధ్యక్షా, స్కూళ్ల విషయంలో గాని, టీచర్ల అపాయింట్ మెంట్ విషయంలో గాని గత ప్రభుత్వం కాని, ఏ ప్రభుత్వం కాని చేయనన్ని నియామకాలు ఈ ప్రభుత్వం చేసింది. గత సంవత్సరం కానివ్వండి, ఈ సంవత్సరం కానివ్వండి దాదాపు 80 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతున్నది. భర్తీ చేసిన తరువాత కూడా ఇంకా టీచర్లు కావాలంటే ఈ మధ్యనే అసెంబ్లీలో విలేజ్ ఎడ్యుకేషన్ కమిటీ బిల్లు పాస్ చేయడం జరిగింది. దాని ద్వారా టెంపరరీగా టీచర్లను అపాయింట్ చేయడానికి అధికారాలు కల్పిస్తున్నాము. కాబట్టి ఎక్కడైనా టీచర్లు తక్కువగా ఉంటే విలేజ్ ఎడ్యుకేషన్ కమిటీ ద్వారా నియమించుకునే అధికారం ఆ కమిటీలకు ఉంటుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, నేను అడిగిన దానికి జవాబు రాలేదు. టీచర్ పోస్టులు ఎన్ని వేకెంట్‌గా ఉన్నాయని అడిగాను. సెంట్రల్ గవర్నమెంట్ నుండి ఐ.టి.డి.ఎ. క్రింద ఎడ్యుకేషన్ కొరకు డబ్బు ఇవ్వడం జరుగుతుంది. ఆ విధంగా సెంట్రల్ గవర్నమెంటు నుండి 1995–96 నుండి 1997–98 వరకు ఎంత వచ్చింది? పోనీ, ఈ సంవత్సరంలో ఎంత వచ్చింది? దాని గురించి అయినా చెప్పమనండి?

9.50 ఉ. శ్రీ కె.ఇ. ప్రభాకర్:– అధ్యక్షా, ఐ.టి.డి.ఎ. వేరే సెపరేట్ డిపార్ట్‌మెంట్, మా స్కీమ్ క్రింద, మా డిపార్టుమెంట్‌కు సంబంధించిన విషయాలుంటే అడగమనండి. షెల్ఫ్ ఎడ్యుకేషన్ క్రింద రూ. 13 కోట్లు, ఎ.పి. ఎడ్యుకేషన్ క్రింద రూ. ఎనిమిది కోట్లు, ఒబిబి స్కీము క్రింద రూ. 164 కోట్లు, డైట్ క్రింద రూ. 30 కోట్లు, నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ క్రింద రూ. 213 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. అయితే ఐ.టి.డి.ఎ. వేరే డిపార్ట్‌మెంట్ క్రిందకు వస్తుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– గిరిజన స్కూల్ కొరకు ఎంత వచ్చింది? లేకపోతే తరువాత చెప్పమనండి.

Mr. Speaker:- I.T.D.A. is dealt by some other department.

కొన్ని ఫిగర్స్ చెప్పారు. ఇంకా ఫిగర్సు ఏమైనా ఉంటే మెంబర్సుకు పంపిస్తాం.

(At this stage most of the Hon'ble Members were seen talking to each other)

The Members should keep in mind that this is not a place for chit-chat.

శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి (వనపర్తి):– అధ్యక్షా, ఆల్ ఇండియా ఎడ్యుకేషనల్ సర్వే ఎప్పుడు నిర్వహించారు? మూడు వందలు పాపులేషన్ అని ... పాపులేషన్ కాకుండా స్కూల్ గోయింగ్ చిల్డ్రన్‌ను క్రైటీరియాగా తీసుకోవాలని నా ఉద్దేశ్యం. మనం 40 మంది పిల్లలకు ఒక టీచర్ అనే రేషియో చొప్పున పెడుతున్నాము. ... స్కూల్ గోయింగ్ చిల్డ్రన్ ఎక్కడైనా ఉంటే దానిని హ్యాబిటేషన్ క్రింద తీసికొని ఒక స్కూల్‌ను ఓపెన్ చేసి, ఐడెంటిఫై చేసే ప్రతిపాదన చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్:– అధ్యక్షా, గిరిజన ప్రాంతాలలో ఎక్కడైతే స్కూల్సు లేవో వాటన్నింటిని గుర్తించడం జరిగింది. 1991 సెన్సెస్ ప్రకారం 4,276 గిరిజన ప్రాంతాలలో స్కూల్స్ లేవని గుర్తించడం జరిగిందని తమ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– అధ్యక్షా, హౌస్‌లో ముఖ్యమంత్రిగారు కూడా ఉన్నారు. డి.పి.ఇ.పి. పథకము క్రింద, జన్మభూమి క్రింద ఇన్సెంటివ్ ఇచ్చి మరింత మంది డ్రాప్‌అవుట్సును ఎడ్యుకేట్ చేయడానికి ప్రయత్నం జరుగుతున్నది ఒకవైపు, అట్టడుగున ఉన్న గిరిజన ప్రాంతాలలో స్కూల్స్ లేవని, స్కూల్సు ఉన్నా టీచర్సు లేరనే అంశం చర్చించబడుతుంది. దీని మీద ప్రభుత్వానికి కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ ఉంది. whether they are I.T.D.A. funds or funds from other sources. గిరిజన ప్రాంతాలలో ఆశ్రమ పాఠశాలలు, మామూలు స్కూల్సు ఉన్నాయి. గిరిజన ప్రాంతాలలో స్కూల్సు పెట్టడానికి, స్కూల్సు ఉండి టీచర్సు లేని చోట్ల భర్తీ చేయడానికి ఏమి చర్యలు తీసుకుంటారు? ముఖ్యమంత్రిగారు చెబితే క్లారిటీ వస్తుంది. ముఖ్యమంత్రిగారు రియాక్టు అవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, చాలా మంది గిరిజన ప్రాంతాలలో స్కూల్ ఎడ్యుకేషన్ గురించి, జనరల్‌గా స్కూల్ ఎడ్యుకేషన్‌లో, ఎలిమెంటరీ స్కూల్సులో టీచర్సు గురించి, బిల్డింగ్సు గురించి రెయిజ్ చేయడం జరిగింది. ఈ రోజు పురుషోత్తమ రావుగారు చెప్పినట్లు ఎక్కడైనా కాని, ఆ పోస్టులో నుంచి తీసుకున్న తరువాత, లేకపోతే ఎక్కడైతే వేకెన్సీలు ఉన్నాయో, డి.పి.ఇ.పి. నుంచి ఎన్యుమరేట్ చేయించి, మిస్ అయితే వెంటనే యాక్షన్ తీసుకుంటాను. అదే మాదిరిగా ఈ రెండు సంవత్సరాలలో ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు, ప్రైమరీ హెల్త్‌కు ఇంపార్టెన్సు ఇస్తున్నాము. ఈ హౌస్‌లో విలేజ్ ఎడ్యుకేషన్ బిల్ పాస్ చేశారు. దాని ప్రకారం జూలై 19 నుంచి 29 వరకు అన్ని

గ్రామాలలో, ఎవరైతే స్కూల్ గోయింగ్ చిల్డ్రన్ ఉన్నారో, వారి పేరెంట్సుతో విలేజ్ ఎడ్యుకేషన్ కమిటీ ఫార్మ్ చేస్తున్నారు. ఆగస్టు మూడవ తేదీ లోపల పంచాయితీ లెవెల్‌లో వారందరూ కూర్చుని పంచాయితీ కమిటీ ఆర్గనైజ్ చేస్తున్నారు, మండలాలలో కూడా 14వ తేదీ లోపల కంప్లీట్ చేస్తున్నారు. అదే మాదరిగా ఓటిటి క్రింది 10,854 మంది టీచర్సును, అన్నీ కలిపి మొత్తం 38 వేల 23 పోస్టులను భర్తీ చేయడం జరిగింది. వీటికి అపాయింట్‌మెంట్సు ఇస్తున్నాము. ఇవే కాకుండా గత సంవత్సరం డిపిఇపి, డిపిఇపి I, డిపిఇపి II క్రింద 6,100 పోస్టులను రిక్రూట్ చేయడం జరిగింది. మీరు చెప్పిన ట్రైబల్ ఏరియాలలో, బ్యాక్‌వర్డ్ ఏరియాలలో కొన్ని నార్మ్సు తీసుకుని సుమారు 1200 ఎలిమెంటరీ స్కూల్సు ఓపెన్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం నెల్లూరులో జన్మభూమి కార్యక్రమం క్రింద వెయ్యి స్కూలు బిల్డింగ్సు కట్టారు. ఈ సంవత్సరం మొత్తం 25 వేల స్కూల్ బిల్డింగులను డిపిఇపి క్రింద కట్టడానికి ప్రణాళిక తయారు చేశాము. జన్మభూమి కార్యక్రమం క్రింద విలేజ్ ఎడ్యుకేషన్ కమిటీలు ఉన్నాయి. వాటి ద్వారా ఈ పనులు చేయ చేయించడం జరుగుతుంది. వాటర్ యూజర్స్ అసోసియేషన్‌లు బ్రహ్మాండంగా చేశారు. కాబట్టి వారికి సర్వాధికారాలు ఇచ్చి, వరల్డు బ్యాంకు ఫండ్సు పోగు చేసి, 25 వేల స్కూల్ బిల్డింగ్సు కట్టబోతున్నాము. పది సంవత్సరాల నుంచి కొత్త రిక్రూట్‌మెంట్ జరగలేదు. గత సంవత్సరం, ఈ సంవత్సరం టీచర్సును రిక్రూట్ చేశాము. అంతేకాకుండా అదనంగా స్కూల్స్‌లో టీచర్సు లేకపోతే విలేజ్ ఎడ్యుకేషన్ కమిటీ సప్లిమెంట్ చేసుకోవడం కోసం వారికి అధికారం ఇస్తున్నాము. ఆ డబ్బులు ప్రభుత్వం రీఇంబర్సు చేయబోతున్నది. ఆ విధంగా గ్రామాలలో స్కూల్స్‌కు టీచర్సు లేకపోతే సప్లిమెంట్ చేసుకునే అధికారాన్ని గ్రామ కమిటీకి ఇవ్వడం జరుగుతుంది. వీటి వల్ల విలేజ్ ఎడ్యుకేషన్, ప్రైమరీ ఎడ్యుకేషన్‌లు చాలా స్ట్రెంతెన్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. దీని మీద మీ ఫీడ్‌బ్యాక్ తెప్పించండి. ఎలిమెంటరీ స్కూల్స్‌ని కూడా ఫైనలైజ్ చేశాము. ఇటీవల టీచర్సును ట్రాన్స్‌ఫర్ కూడా చేశారు. వీటిలో కూడా కొన్ని నిర్దిష్టమైన నార్మ్సు పెట్టుకొని ఇస్తున్నాము. ఇవన్నీ కౌన్సిలింగ్ ద్వారా ఇస్తున్నాము. టి.ఇ. వారికి ఏ విధంగా కౌన్సిలింగ్ పెట్టి మెరిట్ ప్రకారం ఇస్తున్నారో, ఇక్కడ కూడా వారి చాయిస్ ఆఫ్ పోస్టింగు తీసుకుని మెరిట్ ప్రకారం ఇస్తున్నాము. రికమెండేషన్‌లు లేకుండా మెరిట్ ప్రకారం మాత్రమే ఇస్తున్నాము. ఆ విధంగా డిస్క్రిషన్ లేకుండా చాలా వరకు స్ట్రీమ్‌లైన్ చేయాలని ముందుకు పోతున్నాము. దాని ఫలితాలు 1, 2 నెలలో వస్తాయి. ఈ అకెడమిక్ ఇయర్‌లో మీరు చాలా వరకు చూడవచ్చు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎయిడెడ్ స్కూల్ టీచర్సు ఇందిరాపార్కు దగ్గర ధర్నా చేయడం జరిగింది. వారు క్వాలిఫైడ్ టీచర్సు. కొన్నివేల మంది టీచర్సు పది సంవత్సరాల నుంచి రూ. 360 లకు పని చేస్తున్నారు. వారిని రిక్రూట్‌మెంట్ చేయడం లేదు. మొన్న డి.ఎస్.సి.లో కూడా చాలా జిల్లాలలో అవకతవకలు జరిగాయి....

మిస్టర్ స్పీకర్:- ట్రైబల్ విలేజెస్‌లో స్కూల్సు గురించి, టీచర్సు గురించి అడగండి, ప్లీజ్ ఇష్యూ అర్థం చేసుకోండి. ఆయన సమాధానం చెప్పారు. మీరు వేరేది మాట్లాడితే ఎలా?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మైక్ బంద్ చేసి మా నోర్లు నొక్కితే ఎలా సర్? నేను ఏమైనా తప్పు మాట్లాడానా?

మిస్టర్ స్పీకర్:– ట్రైబల్ వెల్ఫేర్ టీచర్సు గురించి అడగండి. ఒ.కె. మీరు సప్లిమెంటరీ అడగండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– నేను గిరిజన స్కూల్సు గురించి అడిగాను. కాని, ముఖ్య మంత్రిగారు వరల్డ్ బ్యాంకు గురించి, జన్మభూమి గురించి చెప్పారు. వాటిని ఎందుకు ఆపరు? నేను మాట్లాడితే నా మైక్ బంద్ చేస్తున్నారు. ఈ రోజు స్కూల్స్‌లో టీచర్సు అసలు లేరు. ఇవన్నీ ముఖ్యమంత్రిగారు మైకులో మాట్లాడడం జరుగుతుంది కాని, ప్రాక్టికల్‌గా స్కూల్స్‌లో టీచర్సు లేరు. గిరిజన ప్రాంతాలలో టీచర్సు లేరని రెడ్యానాయక్‌గారు కూడా చెబుతున్నారు. దీని మీద హౌస్ కమిటీ వేయండి. ఈ స్కూల్స్ ఏ విధంగా ఉన్నాయో తెలుస్తుంది. హౌస్ కమిటీ వేయమని చెప్పండి.

10.00 ఉ. శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– హౌస్ కమిటీ దేనికో నాకు అర్థం కావడం లేదు. ఆ పరిస్థితిలో ఉన్నాం. ప్రభుత్వం ఏమి చేస్తున్నదో చెప్పాను. అదే మాదిరిగా ఇంకా ఏమైనా సమస్యలుంటే వాటిని కూడ పరిష్కరిస్తానని చెపుతున్నాను. ఇక అన్నిటికి ఒకటే మంత్రం అంటే కష్టం. కాబట్టి వారి దగ్గర ఏదైన ఇన్‌ఫర్మేషన్ ఉంటే ఇవ్వమనండి తప్పకుండా డెసిషన్ తీసుకొంటాను.

కడప జిల్లా విషయం గురించి చెప్పారు. నేను ఇక్కడ నుండి సెక్రటరీని పంపించి, ఎంక్వయిరీ చేయించి, స్పాట్ డెసిషన్ తీసుకొని, అక్కడ అవకతవకలు ఏమీ జరగలేదని తెలిసిన తరువాత వెంటనే రిజల్ట్సు రిలీజ్ చేశాం. అదే విధంగా అనంతపురం జిల్లాను ఎగ్జామ్ చేశాం. అక్కడ కూడ అవకతవకలు జరగలేదు. ఎవరినీ స్పేర్ చేసే పరిస్థితి లేదు. ఎక్కడ అవకతవకలు జరిగినా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియ చేసుకొంటున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):– అధ్యక్షా, గిరిజన పాఠశాలలు, హాస్టల్స్‌లో జరుగుతున్న కొన్ని అవకతవకలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావలసి ఉంది. గిరిజన బాలికల హాస్టల్స్‌లో మహిళా టీచర్లను కాని, మేట్రన్‌లు గాని అపాయింట్ చేశారు. అయితే ఈ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో కాని, హాస్టల్స్‌లో కాని మహిళా టీచర్లతోబాటు, వారి భర్తలు కూడ అక్కడే ఉంటున్నారు. ముఖ్యంగా 10వ తరగతి చదివే ఆడపిల్లలను వారు హరాస్ చేస్తున్నారు. గతంలో అనేక కేసులు వచ్చాయి. ముఖ్యంగా నా పాతపట్నం నియోజకవర్గానికి సంబంధించి రెండు కేసులు వచ్చాయి. కాబట్టి ఈ విషయంలో యాక్షన్ తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

Mr. Speaker:- That is a separate issue. The Government will take action.

ప్రకాశం జిల్లాలో ఎస్.ఇ., ఆర్. అండ్ బి. సర్కిల్

2–

*7300–(సి)–సర్వశ్రీ పి. జనార్ధన్‌రెడ్డి, గాదె వెంకటరెడ్డి (పర్చూరు) :– రోడ్లు భవనాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మొత్తం ప్రకాశం జిల్లాను ఒకే సూపరిన్‌టెండింగ్ ఇంజనీర్ సర్కిల్ క్రిందకు తీసుకురావాలను ప్రతిపాదన ప్రభుత్వం వద్ద కలదా;

(ఆ) అయినచో, ఎప్పటిలోగా దానిని ఏర్పాటు చేస్తారు?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి) :– (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– అధ్యక్షా, ప్రకాశం జిల్లా 1970 సం.లో ఏర్పడింది. జిల్లాను ఏర్పాటుచేసిన తరువాత మార్కాపురం డివిజన్‌కు సంబంధించినంతవరకు నెల్లూరు జిల్లాలో ఉండేది. తరువాత దానిని గుంటూరు జిల్లాకు బదిలీ చేశారు. ఒక పోర్షన్‌ను నెల్లూరు జిల్లాకు బదిలీ చేశారు. తరువాత మార్కాపురాన్ని గుంటూరుకు బదిలీ చేశారు. ఇంతకుముందు ఏదయితే, అంటే గుంటూరు జిల్లాకు యాడ్ చేయకుండా, ఒంగోలు జిల్లా అంతటికి ఒకే ఎస్.ఇ. పరిధి క్రిందకు తెచ్చే అవకాశం ఉందా?

రెండవది, ప్రతి జిల్లాకు ఒక ఎస్.ఇ. సర్కిల్ పెట్టే ఏర్పాటు చేస్తారా? పంచాయితీరాజ్ డిపార్టుమెంటులో ప్రతి జిల్లాకు ఒక డివిజన్ ఉంది. అదే మాదిరిగా ఆర్ అండ్ బి లో పెడితే బాగుంటుంది. ఎందుకంటే ఆర్ అండ్ బి క్రింద వరల్డ్ బ్యాంక్ ఫండ్స్‌తో, నాబార్డు ఫండ్స్‌తో ఎక్కువ డబ్బు ఖర్చు పెట్టుతున్నారు. వర్క్‌లోడ్ ఎక్కువ అయింది. కాబట్టి జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకొని ఎస్.ఇ. సర్కిల్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా?

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:– అధ్యక్షా , మొత్తం రాష్ట్రంలో 11 సర్కిల్స్ ఉన్నాయి ఒక్కొక్క సర్కిల్ క్రింద కనీసం 4 నుండి 4500 కి.మీ. మేరకు రోడ్లు ఉన్నాయి. ఇప్పుడు మార్కాపురం డివిజన్‌ను తీసుకొని వెళ్ళి నెల్లూరు సర్కిల్‌లో కలిపితే, నెల్లూరు సర్కిల్ అన్‌ఈవెన్ అవతుంది. అక్కడ దాని వర్క్‌లోడ్ 5 వేల కి.మీ. వరకు అవతుంది. గుంటూరు సర్కిల్‌లో 2500 కి.మీ. మాత్రమే ఉంది. కాబట్టి మార్కాపురం డివిజన్‌ను గుంటూరులో కలుపవలసిన పరిస్థితి ఏర్పడింది. ఒక్కొక్క జిల్లాకు ఒక్కొక్క సర్కిల్ ఏర్పాటు చేయాలంటే మొత్తం 22 సర్కిల్స్ ఏర్పాటు చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. దానివల్ల రోడ్స్ డెవలప్‌మెంట్ కోసం కేటాయించిన మొత్తాల్లో అధికభాగం స్టాఫ్‌కే ఖర్చు పెట్టే పరిస్థితి వస్తుంది. అందుకని అటువంటి ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఏమీ లేదు.

శ్రీ దప్పిడి వెంగయ్య (కంభం):- గాదె వెంకటరెడ్డిగారు చెప్పిన దానితో ఏకీభవిస్తూ, సమర్పిస్తున్నాను. పోతే ఆయన ఒక దాంట్లో సరిగా చెప్పలేదు. కర్నూలు జిల్లా నుండి మమ్మల్ని, గుంటూరు, నెల్లూరు జిల్లాల నుండి కొంత భాగాన్ని తీసుకొని 1970 లో ప్రకాశం జిల్లా ఏర్పాటు చేశారు. జిల్లా అయితే ఏర్పాటు చేశారు కాని, ఆర్ అండ్ బి. పంచాయితీరాజ్, ఎలక్ట్రిసిటీ ఎస్.ఇ. ఆఫీసుల దగ్గరకు వెళ్ళి పనులు చేయించుకోవాలంటే మమ్మల్ని గుంటూరు, నెల్లూరు పోమంటున్నారు. ఒంగోలులో ఎందుకు కేంద్రం ఏర్పాటు చేయరు? కొత్త జిల్లా ఏర్పాటు చేసిన ఫలితం ఏది? దీనిని ఆర్ అండ్ బి శాఖ మంత్రిగారు సీరియస్‌గా తీసుకోవాలి. జిల్లా పరిషత్‌లో కూడ తీర్మానాలు పాస్ చేశాం. ఒంగోలులో ఆర్ అండ్ బి శాఖకు ప్రత్యేకంగా ఒక ఎస్.ఇ. ఆఫీసు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:- నేను ఇంతకు ముందే మనవి చేశాను. ప్రకాశం జిల్లాకు ఒక ఎస్.ఇ. సర్కిల్ పెట్టాలంటే కష్టం. రోడ్ల అభివృద్ధికి ఖర్చు పెట్టవలసిన డబ్బు అంతా ఉద్యోగస్తుల జీతభత్యాలకే ఖర్చు పెట్టే పరిస్థితి వస్తుంది. అందుకని అది సాధ్యమయ్యే పని కాదు.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్షా, ఈ ప్రశ్న అందరికీ సంబంధించినది. ఎందుకంటే రీసెంట్‌గా అన్ని పంచాయితీ రోడ్లను, జిల్లా పరిషత్ రోడ్లను ఆర్ అండ్ బి అధీనంలోకి తీసుకొని వస్తున్నట్లుగా సర్క్యులర్ జారీచేశారు. అటువంటప్పుడు జిల్లాకు ఒక ఎస్.ఇ., ఆర్. అండ్ బి. ని ఇవ్వకపోతే it is very difficult. It is the most important problem. He has to answer. It is a fact also. Almost all the roads are taken by the R & B Department, from ZPs and Panchayats.

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:- అధ్యక్షా, పంచాయితీరాజ్, జిల్లా పరిషత్ రోడ్లను ఆర్ అండ్ బి పరిధిలోకి తీసుకొని వచ్చే ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర ఉంది. కాబట్టి ఆ ప్రతిపాదన కార్యరూపం దాల్చేవరకు జిల్లాకు ఒక ఎస్.ఇ. సర్కిల్ ఏర్పాటుకు అవకాశం లేదు.

శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి):- ఎస్.ఇ. లను పెంచమంటున్నారు కాని క్రింద స్థాయిలో జె.ఇ., డి.ఇ.ఇ. పోస్టులను ఎక్కువ చేయాలి. మార్కాపురం వాళ్ళు గుంటూరుకు పోవలసి వస్తుంది. కందుకూరు డివిజన్ వాళ్ళు నెల్లూరుకు పోవలసి వస్తున్నది. కాబట్టి రాష్ట్రం మొత్తాన్ని దృష్టిలో పెట్టుకోకుండా, ప్రకాశం జిల్లా యొక్క ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మొట్టమొదట జిల్లా ఏర్పడినప్పుడు మార్కాపురం డివిజన్ నెల్లూరులో ఉండేది. తరువాత దానిని గుంటూరుకు ట్రాన్స్‌ఫర్ చేశారు. మేము అడిగేది

మొత్తం కలిపి చేయమని. రెండవది, taking over of the roads to the extent of eleven kilometers. ప్రతిపాదనలు వచ్చాయి. వరల్డ్ బ్యాంక్ ఫండ్స్‌తో చేపట్టే రోడ్స్, నాబార్డ్ రోడ్స్ వేయవలసి రావడం వల్ల వర్క్‌లోడ్ ఎక్కువ అయిపోయింది. 150 కి.మీ. దూరంలో ఉన్న నెల్లూరుకు పోవాలంటే చాల కష్టంగా ఉంది కాబట్టి, ఒంగోలు జిల్లా అంతటిని కలిపి ఒక సర్కిల్ ఏర్పాటు చేయాలి. ఇది ఏమంత పెద్ద ఇష్యూ కాదు. మిగతా జిల్లాలతో కంపేర్ చేసి మాకు అన్యాయం చేయవద్దని కోరు తున్నాను.

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:– అధ్యక్షా, ఇంతకు ముందే చెప్పాను. ...

మిస్టర్ స్పీకర్:– ఫిజిబిల్‌గా ఉందో లేదో ఎగ్జామిన్ చేయండి.

10.10 ఉ. శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:– మార్కాపూర్ డివిజన్‌ను నెల్లూరులో ...

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– గౌరవ సభ్యుల ఆవేదన చూస్తున్నాను. వారి ఆవేదన చూస్తుంటే రోడ్లు కావాలని కాదు, సర్కిల్స్ కావాలని ఉంది. రోడ్లు వద్దు అంటే నాకు బాధ లేదు. అయితే అడ్మినిస్ట్రేషన్‌ను మాకు వదిలిపెట్టండి. వారికి రోడ్లు ఎక్కడెక్కడ కావాలో చెప్పమనండి. అవసరమయితే అడ్మినిస్ట్రేషన్‌లో ఎక్కువ సర్కిల్స్ పెంచాలంటే దాని విషయం ఆలోచిస్తాము. ఊరు ఊరుకి సర్కిల్, డివిజన్ కావాలంటే కాదు. సభ్యుల ఫీలింగ్స్‌ను విన్నాను. తప్పకుండా ఆలోచిస్తాము. మీరే ఆలోచించండి. ఇప్పటికే రోడ్లు బాగుపడ్డాయి, ఇంకా కూడా బాగు చేస్తాము.

శ్రీ గాదె వెంకటరెడ్డి:– శాసనసభ్యులు రోడ్లు కావాలని అడగడం లేదు. సర్కిల్స్ అడుగుతున్నారు అని వారు అనడం సరైనది కాదు. పబ్లిక కన్వీనియెన్స్ కోసం అడుగు తున్నాము. ముఖ్యమంత్రిగారు ఏదైనా ట్విస్ట్ చేసి మాట్లాడుతారు. అది పద్ధతి కాదు.

కడప జిల్లాలోని ఊట కాలువల ప్రమాణీకరణ

3–

*7304–(ఓ)–సర్వశ్రీ పి. బ్రహ్మయ్య (రాజంపేట), వి. చెన్నయ్య (కోడూరు), సి. కృష్ణ యాదవ్ (హిమాయత్‌నగర్):– చిన్న తరహా నీటి పారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కడప జిల్లాలో ప్రస్తుతం ఎన్ని ఊట కాలువలు వున్నాయి;

(ఆ) ఆ ఊట కాలువలను ప్రమాణీకరించాలను ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఇ) కడప జిల్లాలో ఊట కాలవల క్రింద 10,000 ఎకరాలు సాగవుతున్నందువలన ఆ కాలువలకు కేటాయించదలచిన మొత్తాలెంత?

చిన్నతరహా సాగునీటి శాఖమంత్రి (శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి):– (అ) కడప జిల్లాలో 49 ఊట కాలువలు ఉన్నాయి.

(ఆ) అవునండి.

(ఇ) ఊట కాలువలను పునరుద్ధరించేందుకు రూ. 115.49 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

శ్రీ పి. బ్రహ్మయ్య:– అధ్యక్షా, కడప జిల్లాలో సహజ వనరులతో, ఏ విద్యుచ్ఛక్తి లేకండా డ్యామ్స్, చెక్‌డ్యామ్స్ కట్టకుండా ఉంటే, 1450వ సంవత్సరంలో తిరుమల రాయలు మూడు మండలాలలో 58 ఊట కాలువలు త్రవ్వించారు. 1944లో కడప జిల్లా కలెక్టర్ సి.పి. బ్రౌన్ రూ. 41 వేలు వాటికి గాను మంజూరు చేశారు. ఆ ఊట కాలువల క్రింద దాదాపు 12 వేల ఎకరాల భూమి సాగు అవుతుంది. సంవత్సరానికి రెండు పంటలు పండుతాయి. దాని క్రింద దాదాపు 8,500 హెచ్.పి గల పవర్ ఉంది. కానీ 1996–97లో వచ్చిన వరదల వల్ల దాదాపు 43 ఊట బావులు పూర్తిగా ధ్వంసం అయినాయి. ముఖ్యంగా సన్నకారు రైతాంగం ఒక్కొక్క కాలువ క్రింద 400 ఎకరాల నుంచి 600 ఎకరాల విస్తీర్ణం వరకూ పంటలు సాగుచేస్తున్నారు. పోయిన సారి ముఖ్యమంత్రిగారు నీటి తీరువ ఏర్పాటు చేసిన తరువాత ఆంధ్రప్రదేశ్ రైతాంగానికి బంగారు తల్లులుగా ఉన్న ఊట బావులకు ప్రాణం వచ్చిందని రైతాంగం సంతోషించింది. గండ్లు పడిన ఊట బావులకు సంబంధించి వాటిని పూడ్చడానికి రూ. 1 కోటి 10 లక్షలు అవసరం. నాలుగైదు వందల సంవత్సరాల క్రితం త్రవ్విన వాటికి, ఏ విద్యుచ్ఛక్తి ప్రభుత్వం నుండి వాడుకోకుండా ఉన్న వాటికి సంబంధించి, స్టాండర్డైజ్ చెయ్యడానికి దాదాపు రూ.4 కోట్లతో నాబార్డ్‌కు ప్రపోజల్స్ పంపారు కానీ క్రొత్త ఊట బావులకు ఇవ్వడం లేదు. వాటిని స్టాండర్డైజ్ చేసి, మూడు మండలాలలో 15, 16 వందల మంది రైతాంగాన్ని ఆదుకోడానికి ప్రతిపాదన ఏదయినా ఉందా?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:– దాదాపు 8,238 ఎకరాలు గల ఈ ఊట బావుల క్రింద ఆయకట్టు స్థిరీకరణ కోసం మొత్తం రూ. 1 కోటి 15 లక్షల 49 వేలు ఇచ్చాము బ్రీచ్ అయిన కెనాల్స్‌కు గాను రాష్ట్రం మొత్తం మీద రూ. 48 కోట్లు ఇచ్చాము. ఈ సంవత్సరం వర్క్స్ కంప్లీట్ చేస్తాము. కడప జిల్లాలోనే కాదు మొత్తం రాష్ట్రం మొత్తం మీదా బ్రీచ్డ్ ట్యాంక్స్ విషయంలో ఉద్యమంగా తీసుకున్నాము.

శ్రీ పి. బ్రహ్మయ్య:– వాస్తవమే. అయితే ప్రతి సంవత్సరం చెయ్యేరు ప్రాంతంలో కాలువలు కొలాప్స్ అవుతున్నాయి. ఆ విధంగా కాకండా శాశ్వత పరిష్కారం అడుగుతున్నాము. ఏదయినా ప్రతిపాదన తీసుకుని, రైతాంగాన్ని ఆదుకుంటారా? సప్లయ్ ఛానల్ జన్మభూమిలో త్రవ్వారు. ఇంతవరకూ దానికి సాంకేతిక మంజూరు లేదు. 11 కి.మీ. కాలువకు 3 కి.మీ. వరకూ జన్మభూమిలో త్రవ్వారు. మిగతా దానికి సాంకేతిక మంజూరు ఇవ్వాలి. చాలా కరువు మండలం.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- తప్పకుండా ప్రతిపాదనలు తెప్పించుకుని పరిశీలిస్తాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి):- అధ్యక్షా, ఈ వ్యవస్థ 3, 4 వందల సంవత్సరాల క్రితం నుంచే ఉన్న వ్యవస్థ. నూటికి నూరు పాళ్ళు జన్మభూమి స్ఫూర్తితో పని చేసే కార్యక్రమం. దానికి ప్రత్యేకంగా నిధులు అంటూ ఏమీ ఇవ్వడం లేదు. చెరువులకు, అన్నిటికి కలిపి అప్పుడప్పుడు ఇక్కడా, అక్కడా డబ్బు ఖర్చు చేస్తున్నారు. నిజానికి చాలా కష్టతరమయినది. స్ప్రింగ్ ఛానెల్స్ ఉన్నాయి. ఒక రైతు తెల్లవారుజామున కాడి తీసుకుని మూడు గంటల నుంచి ఎనిమిది గంటల వరకూ పని చేస్తే పంట పొలాలకు నీరు వచ్చే వ్యవస్థ. ఇప్పుడు కష్టం అవుతోంది. అవి పాడయినాయి. వాటిని రివైవ్ చెయ్య డానికి ప్రత్యేకంగా నిధులు ఇవ్వాలి. స్ప్రింగ్ ఛానెల్స్‌కు ప్రత్యేకించి ఇవ్వాలి. జన్మభూమి స్ఫూర్తితో పని చేసే కార్యక్రమం కనుక ప్రత్యేకంగా నిధులు ఇచ్చే ప్రతిపాదన ఉందా? కడప జిల్లాలోనే కాదు, అనంతపూర్ జిల్లాలోను, రాయలసీమ అంతా ఉంది.

శ్రీ బి. గోపాలకృష్ణా రెడ్డి:- రైతులు ఐకమత్యంగా ఉండి నీటి సంఘాలు క్రియేట్ చేసి, ఆ రైతుల ద్వారానే ఈ పనులు చెయ్యాలని ఉద్దేశించి 10,292 నీటి సంఘాలు క్రియేట్ చేశాము. ఎన్నడూ లేని విధంగా ఇన్‌సెన్టివ్‌గా రూ. 40 కోట్లు, మొన్న మళ్ళీ రూ. 107 కోట్లు - మొత్తం రూ. 147 కోట్లు ముందగానే ఇచ్చాము. కార్యక్రమాలు చేసుకోమని చెప్పాము. అదే కాకుండా రూ. 48 కోట్లు ట్రెంచ్ క్లోజింగ్‌కు ఇచ్చాము. ఇంకా ఏదయినా ఉంటే నీటి సంఘాలు తీర్మానం చేసుకుని, జిల్లా కలెక్టర్‌కు పంపి మంజూరు చేసుకోవచ్చు. రివైవ్ చేసుకునేందుకు రైతులకు అవసరం అయిన కార్య క్రమాలకు డబ్బు కొరత లేదు. ఎంత వర్క్ అయినా చేసుకోవచ్చు, చేసుకుంటున్నారు. స్పెసిఫిక్‌గా ఏ సభ్యుడు ఇచ్చినా వెంటనే చేపడతాము.

శ్రీ ఎస్. వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు):- మంత్రిగారు కడప జిల్లాకు రూ.115 లక్షలు ఇచ్చామన్నారు. కానీ ఇంత వరకూ ఒక్క ఊట కాలువ పని కూడా మొదలు కాలేదు. ఎక్కడా కూడా కాంట్రాక్టు నిర్ణయించలేదు. నీటి సంఘాల ద్వారా ఎక్కడా చెయ్యలేదు. కడప జిల్లాకు సంబంధించి ఎక్కడా పని మొదలు కాలేదు. ఇప్పటికయినా మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలి. ఖరీఫ్ సీజన్ మొదలయింది. కాలువలో మట్టి తియ్యాలి. లేనిపోని సమాధానం చెబుతున్నారు. ఊట కాలువల పని ఎక్కడా మొదలు కాలేదు.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- జి.వో. నెం. 153, 2 జూలై, 1998 ప్రకారం రూ.1 కోటి 15 లక్షలు ఇచ్చాము, పని వివరం ఉంది. జి.వో. 102 క్రింద రూ.48 కోట్లు ఇచ్చాము. కడప జిల్లాకు రూ. 3 కోట్లు రిలీజ్ చేశాము. నీటి సంఘాల ద్వారా వర్క్స్ గ్రౌండ్ అవుతున్నాయి. ఆ జి.వోలు వారికి పంపుతాను.

## ఎ.ఐ.బి.పి. పథకమునకు నిధుల వినియోగం

4–

*7325– సర్వశ్రీ పి. నాగేశ్వరరావు, సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల), సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్), కె. సుబ్బరాజు (విజయవాడ), ఎం. ఆంజనేయులు (పెందుర్తి), ఎస్. సాంబయ్య (చిలకలూరిపేట), ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్), గాదె వెంకటరెడ్డి:– పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎ.ఐ.బి.పి. పథకమునకు కేంద్రం ఇచ్చిన 13.5 కోట్ల రూపాయల నిధులను వినియోగించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు గల కారణములెవ్వి?

పెద్దతరహా, మధ్యతరహా నీటి పారుదల శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):– (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

10.20 ఉ. శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఈ ఆన్సర్ చూస్తే గజం మధ్య పలాయనం మిధ్య అన్నట్లుగా ఉంది. ఎంతుకంటే గతంలో మన ముఖ్య మంత్రిగారు యున్నైటెడ్ ఫ్రంట్ అధికారంలో ఉన్నప్పుడు యాక్సలరేటెడ్ ఇరిగేషన్ డెవలప్ మెంట్ స్కీమ్ క్రింద ఆల్‌మట్టికి ఎట్లా డబ్బు పోతోందో అలా దెబ్బలాడి కొంత డబ్బు తెప్పించారు. ఇటీజ్ ఎ ఫ్యాక్ట్. పోరాడారు. డబ్బు తెప్పించారు. ఎంత డబ్బు వచ్చింది? ఐ స్టాండ్ టు బి కరక్టెడ్ – రూ. 13.5 కోట్లు కాదు. ఎంత డబ్బు మనకు కేంద్ర ప్రభుత్వంనుంచి యాక్సలరేటెడ్ ఇరిగేషన్ స్కీమ్ క్రింద 1996–97, 1997–98 లో వచ్చింది? ఇందులో ఎంత ఖర్చు పెట్టారు? దయచేసి సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఎ.ఐ.డి.పి. క్రింద శ్రీరాంసాగర్‌కు ఎస్టిమేటెడ్ కాస్ట్ రూ. 496 కోట్లలో సగం ఇవ్వడానికి ఒప్పుకుంది. చెయ్యేరు రూ. 66.2 కోట్లలో సగం, జూరాలకు రూ. 219.53 కోట్లలో సగం ఇవ్వడానికి ఒప్పుకుంది. నాగార్జున సాగర్‌కు రూ. 85.00 కోట్లలో సగం ఇవ్వడానికి ఒప్పుకుంది. మద్దివలసకు రూ. 72.33 కోట్లలో సగం ఇవ్వడానికి ఒప్పుకుంది. మొత్తం రూ. 1104 కోట్లు ఐ.డి.పి.ఎ. క్రింద శాంక్షన్ తీసుకున్నాము. దానిలో సగం కేంద్ర ప్రభుత్వము, సగం ఆంధ్రప్రదేశ్ పెట్టు కుందని మనవిచేస్తున్నాను. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం రూ. 174 కోట్లు రిలీజ్ చేసింది. రూ. 50 కోట్లు శ్రీరాంసాగర్, రూ. 4.00 కోట్లు చెయ్యేరు, రూ. 16.50 కోట్లు జూరాల, రూ. 3.50 కోట్లు సోమశిలకు రిలీజ్ చేయడం జరిగింది. రూ. 174 కోట్లకు రూ. 148 కోట్లు ఖర్చుపెట్టవలసి ఉంది. ఇప్పటికే రూ. 167 కోట్లు ఖర్చు

పెట్టాము. మనం శ్రీరాంసాగర్‌కు రూ. 111 కోట్లు, ఏలేర్వకు రూ. 9.51 కోట్లు, జూరాలకు రూ. 24.26 కోట్లు, సోమశిలకు రూ. 10.50 కోట్లు ఖర్చు పెట్టాము. రూ. 148 కోట్లు ఖర్చుపెట్టవలసిన చోట రూ. 167 కోట్లు పెట్టామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- అవసరానికి మించి ఈ ప్రభుత్వం ప్రాజెక్టుల మీద డబ్బు ఖర్చు పెట్టినందుకు సంతోషిస్తున్నాము. ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత. మనం కేంద్ర ప్రభుత్వంనుంచి యాక్సలరేటెడ్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ క్రింద రావలసిన డబ్బు రాబట్టడం కోసం మీరు ఇప్పుడు తీసుకున్న చర్యలేమిటి? సగం సగం అంటే వుయ్ కుడ్ ఓన్లీ గెట్ రూ. 74 క్రోర్స్. తతిమ్మా డబ్బు రాబట్టడంకోసం మీరేమి చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్ళినప్పుడు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి స్పీడప్ చేయాలి. అక్కడనుంచి డబ్బు రాకపోయినా అదనంగా ఖర్చుపెట్టినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అక్కడనుంచి తీసుకురావలసిన డబ్బు లేదా వారు ఇస్తామన్న డబ్బు రాబట్టడం కోసం మీరు తీసుకున్న చర్యలేమిటో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- మొత్తం కేంద్ర ప్రభుత్వ నిధులు ఎ.ఐ.డి.పి. క్రింద రూ. 1000 కోట్ల బిల్లర్. ఈ రాష్ట్రానికి రూ. 500 కోట్లు తీసుకున్నాము. అదే విధంగా ముఖ్యమంత్రిగారు మళ్ళీ ఈ సంవత్సరం రెండు నెలల క్రితం నాగార్జునసాగర్, మద్దివలస ఈ రెండు ప్రాజెక్టులకు రూ. 85, రూ. 72 కోట్లు తీసుకువచ్చారు. నాగేశ్వరరావుగారు చెప్పినట్లుగా వారు ఇండికేషన్ ఇచ్చారు. ఈత సంవత్సరం రిలీజ్ చేస్తామన్నారు. కాని ఈ సంవత్సరం రిలీజ్ కాలేదు. రూ. 72 కోట్లు శ్రీరాంసాగర్, రూ. 6.00 కోట్లు ఏలేర్వ, రూ. 43 కోట్లు జూరాల, సోమశిల రూ. 29 కోట్లు, రూ. 14 కోట్లు నాగార్జునసాగర్ మద్దివలస రూ. 18 కోట్లు ఇండికేషన్ ఉంది. తప్పకుండా ఇండికేషన్ ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్న ఆశ ఉంది. ఏ రకంగా ఖర్చు పెట్టుకుంటూ వెళుతున్నామో, ఎంత ఖర్చు పెట్టామని చెబుతున్నామో, ఖర్చుపెట్టిన తరువాత అంతా రీఇంబర్స్‌మెంట్ ఇచ్చే అవకాశం ఉంది. ఆ రకంగా ఈ ప్రత్యేకమైన ప్రాజెక్టులకు అడ్మినిస్ట్రేటర్స్‌ను వేసి సి.ఐ.కి పవర్స్ ఇచ్చి ఈ డబ్బులన్ని ఇన్‌టైంలో ఖర్చు పెట్టాలనే ఆలోచనతో పెద్ద ఎత్తున కార్యక్రమాలు తీసుకున్నాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- నో సర్, డజన్స్ అర్కైవ్ సర్ అని చెప్పి చాలా ఇన్‌ఫర్మేషన్ ఇచ్చారు. సంతోషం. నేను మొదటే చెప్పాను. ఐ స్టాండ్ టు బి కరక్ట్. యాక్సలరేటెడ్ డెవలప్‌మెంట్ క్రింద ఎంత డబ్బు వచ్చింది అనేది మా ప్రశ్న. నో సర్, డజన్స్ అర్కైవ్ అని ఇప్పుడు చెప్పారు. దేనికి నో, దేనికి డజన్స్ అర్కైవ్ అనేది చెబితే ఐ యామ్ హ్యాపీ.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- విఫలమయిందా అంటే లేదు సఫలమయింది అని చెప్పాను.

మిస్టర్ స్పీకర్:- అది టెక్నికల్ ప్రశ్న మీద సమాధానం ఆధారపడి ఉంటుంది.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):- యాక్సిలరేటెడ్ ఇరిగేషన్ బెనిఫిట్ ప్రోగ్రామ్ ఏదయితే ఉన్నదో, కేంద్ర స్థాయిలో ఎక్కడయితే ప్రాజెక్టుల నిర్మాణం జాప్యం జరిగి నెగ్లెక్టు కాబడుతున్నాయో, అటువంటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇందులో ప్రత్యేకంగా రూ. 500 కోట్లు ఆంధ్ర రాష్ట్రానికి రావడం జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలోనే ముఖ్యమైన ప్రాజెక్టులేవయితే ఉన్నాయో అవి నెగ్లెక్టు కాబడుతున్నాయనడానికి ఇది నిదర్శనం అని తెలియచేస్తున్నాను. అందులో ముఖ్యంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు తెలంగాణా ప్రాంతంలో ఉన్న ఏకైక పెద్ద ప్రాజెక్టు. 1962 లో మొదలు పెట్టినప్పుడు ఈ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు క్రింద ఎన్ని లక్షల ఎకరాలు ఇరిగేట్ చేయాలని ప్రతిపాదించారు? అందులో ఎంతవరకు సాగులోకి తీసుకురావడం జరిగింది? సాగులోకి రాని ఏకరేజిని ఎంత సమయంలో తీసుకురావడం జరుగుతుంది? ఇప్పటికీ కరీంనగర్ జిల్లాలో దాదాపు సగం ప్రాంతం ట్రైలెండ్ ప్రాంతంగా ఉండి నీరు రావడం లేదు. కొన్ని లక్షల ఎకరాల భూమి సాగు లేక వృధా అవుతోంది.

మిస్టర్ స్పీకర్:- డోన్టు డీవియేట్. నో డిస్కషన్. యు పుట్ సప్లమెంటరీ.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ఐ యామ్ నాట్ డెవియేటింగ్. ఇటీజ్ ఏ ఫ్యాక్టు. రూ. 100 కోట్ల పైన కరీంనగర్ జిల్లాలో ట్రైలెండ్ ప్రాంతానికి నీరు అందించడానికి ఎ.ఐ.డి.పి. ప్రతిపాదించింది. ఏ మేరకు అసలు చేసింది? దానిని ఎప్పటిలోగా అమలుచేసి ట్రైలెండ్ ప్రాంతానికి నీరు అందించానికి చర్యలు తీసుకుంటారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- దీనిని నిర్లక్ష్యం చేసిన మాట వాస్తవం. అది ఎప్పుడు జరిగింది, ఎలా జరిగింది అని చెప్పదలచుకోలేదు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- అది కాదు సర్. ..

మిస్టర్ స్పీకర్:- నో. ప్లీజ్ జీవన్‌రెడ్డిగారు కూర్చోండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- ఎ.పి.-11 వచ్చింది. అది ఏమి ఐనది, ఏ రకంగా జరిగింది, ఆనాడు ఎందుకు ఖర్చుపెట్టలేదు, ఆ డబ్బు ఎలా రిటర్న్ అయి వెళ్ళిపోయింది, ఆ నిధుల దుర్వినియోగం, ఎందుకు సద్వినియోగం కాలేదు అన్నది ప్రజందరికీ తెలుసు. క్లోజ్ అయిన ఎ.పి.-11 ని ఎ.పి.-3 గా రివైవ్ చేసి పనులు జరిపే కార్యక్రమం గత రెండు సంవత్సరాలనుంచి చేస్తున్నాము. అంతేకాకుండా అది వెనుకబడిన ప్రాజెక్టు. ఎ.ఐ.డి.ఇ. క్రింద కేవలం శ్రీరాంసాగర్ ప్రాజెక్టును ప్రప్రథమంగా తీసుకుని వరంగల్ జిల్లాలో టోటల్ వర్క్సును రాబోయే రెండు సంవత్సరాలలో కంప్లీట్ చేసి వరంగల్ జిల్లా 284 వరకు నెట్ వర్క్ కంప్లీట్ చేసి మూడు లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని కార్యక్రమం

తీసుకున్నాము. అందులో భాగంగా పనులు జరుగుతున్నాయి. ఏ ఏ జిల్లాల్లో, ఏ ఏ వర్క్స్ తీసుకున్నామో ఆ డిటెయిల్స్ గౌరవ సభ్యులకు పంపిస్తాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- నేను కరీంనగర్ గురించి అడిగాను అది చెప్పకుండా వేరే ఏవేవో చెబుతున్నారు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- ఎ.పి.-3 లో శ్రీరాంసాగర్ కెనాల్ ఉంది. ఏ ఏ జిల్లాల్లో వర్క్స్ జరుగుతున్నాయో ఆ డిటెయిల్స్ గౌరవ సభ్యులకు పంపిస్తానని తమ ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నకిరేకల్):- ముమ్మర సాగునీటి ప్రయోజన కార్యక్రమ పథకం క్రింద తుంగభద్ర హై లెవల్ కెనాల్, అలాగే వంశధార రెండవ దశ, అలాగే శ్రీరాం సాగర్ రెండవ దశ ఎప్పుడు ప్రారంభించి, ఎప్పుడు మొదలు పెడతారు? ఎప్పటికి కంప్లీట్ చేస్తారు.

10.30 ఉ. Sri K.R. Suresh Reddy (Balkonda):- Speaker Sir, this question pertains to the Accelerated Irrigation Development Programme. The Hon'ble Minister for Major Irrigation has agreed in the House that this scheme is specifically meant for multi-purpose projects which could not be completed in time due to paucity of funds. The Government of India has identified two projects in Andhra Pradesh i.e. Sriramsagar and Srisailam. ఈ ప్రాజెక్టు నిర్మాణం అయినప్పటి నుంచి సుమారు 20, 25 సంవత్సరాల నుంచి నిర్లక్ష్యానికి గురి అవుతున్నది. నిర్లక్ష్యానికి గురి అవుతున్నది కాబట్టి ఇంత పెద్ద ఎత్తున నిధులు తీసుక వచ్చారు The Government of India has identified two particular projects in Andhra Pradesh in the first phase itself, i.e., Sriramsagar project and Srisailam project. Our demand is very consistent in this august House. The Sriramsagar project is subjected to neglegence from the beginning. అనేక హెడ్స్ నుంచి నిధులు తీసుకవస్తున్నారు కాబట్టి ఆ ప్రాజెక్టుకు న్యాయం జరగాలంటే ముఖ్యమంత్రి స్థాయిలో సంబంధిత శాసనసభ్యులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ప్రాజెక్టుకు సంబంధించిన దానిలో చాలా ఇబ్బందులు వున్నాయి We have brought it to the notice of the Hon'ble Chief Minister. That is one aspect. Let the Hon'ble Chief Minister hold a

meeting with the concerned MLAs with regard to Sriramsagar Project. As far as flow of funds is concerned, many Members have doubts. Even, I have a doubt. ఈ స్కీము 1996-97వ సంవత్సరంలో గ్రౌండ్ అయినప్పటి నుంచి ఎప్పటి వరకు పూర్తి చేయాలి? ఏ సంవత్సరంలో ఎన్ని నిధులు ఇవ్వాలి? మొదటి సంవత్సరం కేటాయించిన నిధులు ఖర్చు పెట్టారా, పెట్టలేదా అనేది రెండవది. What is the year-wise allotment for Sriramsagar Project? My request to the Hon'ble Minister is because he has already assured the august House. ఈ ఎ.ఐ.డి.పి. క్రింద ఆర్ అండ్ బి పథకం అని ఆ ప్రాజెక్టు క్రింద ముంపుకు గురి అయిన వాళ్ళను ఆదుకోడానికి ఈ స్కీము చేపడుతున్నారు కాబట్టి 30 సంవత్సరాల నుంచి నష్టపోతున్న ఆ ప్రాంత ప్రజల విషయంలో లోక్ అదాలత్ ఏర్పాటు చేయండి. శ్రీశైలం, సోమశిల ప్రాజెక్టుల క్రింద వున్న ప్రజల విషయంలో ఏ విధంగా ఏర్పాటు చేశారో ఆ ప్రకారంగా చేయండి. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు తెలంగాణాకు ఏకైక మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టు. దాని క్రింద నష్టపోయిన ప్రజలకు లోక్ అదాలత్ ఏర్పాటు చేసి వారికి న్యాయం జరుపుతారా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, తుంగభద్రా అదే విధంగా వంశధారా ప్రాజెక్టులు ఇందులోకి వస్తాయా, రావా అని రాఘవరెడ్డిగారు అడిగారు. ఆ వార్క్సులో రాకపోవచ్చు. కొంత క్లియర్ అయిన ప్రాజెక్టులను, క్రొత్తగా ఇరిగేషన్‌కు ఇమీడియట్‌గా యూడ్ అయ్యే ప్రాజెక్టులనే ఈ ఎ.ఐ.డి.పి. క్రింద తీసుకోవడం జరుగుతుంది. అయితే ఈ రాష్ట్రంలో వున్న ప్రాజెక్టులన్నిటిని కూడా పోస్టు చేశాము. ఒక్కొక్కదాని క్లియరెన్స్ కోసం ప్రయత్నం చేస్తున్నాము. సురేష్‌రెడ్డిగారు అడిగిన ఆర్ అండ్ బి ప్లాన్సుకు సంబంధించి లోక్ అదాలత్‌ను ఏర్పాటు చేయడానికి వెంటనే చర్యలు తీసుకొంటాను. ఆ రకంగా ఆ ప్రాజెక్టుల్లో వున్న పరిపాలనాపరమైన ఇబ్బందులన్నిటిని తొలగించడానికి చర్యలు తీసుకొంటానని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారితో మీటింగ్ ఏర్పాటు చేయమని అడిగారు, ముఖ్యమంత్రిగారికి ఇష్టం అయితే మీటింగ్‌కు నాకు ఏమీ అభ్యంతరం లేదు.

## మెదక్ జిల్లాలో ప్రత్యామ్నాయ ప్రజాపంపిణీ వ్యవస్థ

5–

*7235– సర్వశ్రీ పాటూరు రామయ్య, ఎన్. రాఘవరెడ్డి, జక్కా వెంకయ్య (ఆలూరు), ఎం.ఎ. గఫూర్ (కర్నూల్), సిహెచ్. రాజిరెడ్డి (జనగామ), శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి), సర్వశ్రీ ఎస్. వెంకట వీరయ్య (పాలేరు), డి. రాజగోపాల్ (ఆచంట), కె. రాములు (ఇబ్రహీంపట్నం):– పంచాయత్ రాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మెదక్ జిల్లాలో ముతక ధాన్యం పంపిణీకై దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ వారు ఏదైనా ప్రత్యామ్నాయ ప్రజాపంపిణీ వ్యవస్థను అమలుచేశారా; అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి;

(ఆ) అయినచో, సాధించిన ఫలితాలెవ్వి; లబ్ధిదారులకు ఆ పథకం ఏమేరకు ప్రయోజనకారిగా ఉంది?

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి (డా॥ కోడెల శివప్రసాదరావు):– (అ) అవునండీ. మెదక్ జిల్లాలోని "దక్కన్ అభివృద్ధి సంఘం" అనే ఒక స్వచ్ఛంద సంస్థ, ఆధునీకరించిన 3వ జె.ఆర్.వై. పథకం క్రింద "సామాజిక ధాన్యపు నిధి ప్రాజెక్టు" అనే పేరుతో ఒక ప్రాజెక్టును తయారుచేసి, 3 సంవత్సరాల పైబడే కాలానికి అంటే 1994–97 కాలానికి, రూ. 96.00 లక్షల మేర ఆర్థిక మద్దతు నిమిత్తం, దానిని గ్రామీణ ప్రాంతాలు, ఉపాధి మంత్రిత్వ శాఖకు సమర్పించింది. స్థానిక ప్రజల వినియోగానికై జొన్నలను పండించడానికి వ్యవసాయయోగ్యమైన భూములను సాగు క్రిందకు తీసుకుని రావడం, ఆహారధాన్యాలకు సంబంధించి, ఈ ప్రక్రియలో పేద ప్రజలు స్వయం సంవృద్ధి సాధించేటట్లు చేయడం ఈ పథకం యొక్క లక్ష్యాలు. అభివృద్ధి ప్రక్రియద్వారా మహిళలకు అధికారం ఇచ్చేందుకు వీలుగా, అతి పేద వర్గాలకు చెందిన మహిళా బృందాలు ఈ ప్రాజెక్టు రూపకల్పన, అమలులో పాల్గొనేటట్లు చేయడం కూడా ఈ పథకం లక్ష్యం.

(ఆ) ఈ ప్రాజెక్టు క్రింద అభివృద్ధిపరచాలని ప్రతిపాదించిన 3,000 ఎకరాల లక్ష్యానికి గాను, కేవలం 2675 ఎకరాలను అభివృద్ధి చేయడం జరిగింది. ప్రతిపాదించిన మూడు వేలమంది ప్రయోజనదార్లు/పట్టాదార్లను 1,730 మందికి పరిమితం చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టును 30 గ్రామాలకు వర్తింపజేయాలని ఉద్దేశించగా 31 గ్రామాలకు వర్తింపచేయడం జరిగింది. ఈ పథకాన్ని అమలుపరచిన మొదటి సంవత్సరంలో, టాక్సిన్ వల్ల పంట దెబ్బతిన్నకారణంగా లక్ష్యంగా నిర్ణయించిన పరిమాణంలో 45 శాతం వరకు మాత్రమే జొన్నలను సేకరించడం జరిగింది. 2వ సంవత్సరంలో అనావృష్టి కారణంగా జొన్నల సేకరణ ఇంకా తగ్గింది. జొన్నలను అతితక్కువగా సేకరించడంవల్ల నిరంతర ప్రాతిపదికపై జొన్నలను ప్రయోజనదార్లకు పంపిణీ చేయలేకపోవడమయింది. ఆ విధంగా,

ప్రాజెక్టు లక్ష్యాన్ని సాధించడం జరుగలేదు. ఈ కారణాల మూలంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ. 26.71 లక్షల 2వ వాయిదాను, మెదక్‌లోని జిల్లా పరిషత్తు ప్రధాన కార్యనిర్వాహక అధికారి దక్కన్ అభివృద్ధి సంఘానికి అందజేయలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, అనావృష్టి కారణం వలన ఒక సంవత్సరం, టాక్సిన్ వలన ఒక సంవత్సరం పంట దెబ్బతిన్న కారణంగా జొన్నల సేకరణ తక్కువ అయిందని ప్రభుత్వం అంగీకరిస్తున్నది. అనావృష్టి కారణంగా 100 శాతం చేయలేకపోయినా 75 శాతం చేశారని అంగీకరిస్తూ మరల వాళ్లకు డబ్బులు యివ్వకుండా ఆపు చేయడానికి గల కారణాలు ఏమిటి? బీడుగా వున్న భూమిని వాళ్ళు సాగులోకి తెచ్చుకొని జొన్నలు పండించి ప్రజలకు అందిస్తూ వుంటే వాళ్లకు డబ్బులు ఇవ్వకుండా ఆపడం ఏమిటి? ప్రజలకు ఉపయోగపడే పని వాళ్ళు చేస్తున్నారు. 30 గ్రామాలకు బదులు 31 గ్రామాలను వాళ్ళు అభివృద్ధి చేయగలిగారని మంత్రిగారే చెప్పారు. 3000 మందిని తీసుకునే బదులు 1730 మందిని తీసుకున్నారని చెబుతున్నారు. గవర్నమెంట్ పెట్టే స్కీములలో ఇంతకంటే బాగా నడుస్తున్న స్కీములు ఏవయినా వుంటే చెప్పండి. వాళ్లకు డబ్బు యివ్వకుండా ఆపు చేయడంలో ఎంతవరకు సబబున్నదో చెప్పండి.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, ఇది కేంద్ర ప్రభుత్వం యొక్క ప్రత్యేకమైన స్కీము. దక్కన్ అభివృద్ధి సంఘం అనే పేరుతోటి ఒక సేవా సంస్థ దానిని చేపట్టడం జరిగింది. మొదటి విడత డబ్బును రిలీజ్ చెయడం జరిగింది. 85 లక్షల రూపాయలు మొదటి సంవత్సరం తీసుకోవడం జరిగిన తరువాత ఇది సరిగ్గా లబ్ధిదారులు గుర్తించడంలో కానీ, లేకపోతే బీడు భూములను సాగులోకి తీసుకువస్తామనే ప్రయోజనం నెరవేరలేదు కాబట్టి దానిలో అవకతవకలు వున్నాయని ఆరోపణలు రావడం వలన కొన్నలు పండించిన తరువాత పండించిన వారి దగ్గరనుంచి కిలో రూ. 3 లకు ఈ సంస్థ కొని లబ్ధిదారులకు మరల కిలో ఒకటిన్నర రూపాయలకు అమ్మాలనే నిబంధన వున్నది. అయితే ఆ నిబంధన ప్రకారం లబ్ధిదారులకు జొన్నలు అందించలేదు కాబట్టి అనేక ఆరోపణలు వచ్చాయి. ఆరోపణలను పరిశీలించిన మీదట రెండవ విడత ఎమౌంట్‌ను ఆపడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఈ ఆరోపణల మీద విచారణ ఏమి చేశారు? విచారణలో తేలిన అంశాలు ఏమిటి? మంత్రిగారు వ్రాతమూలకంగానే అంగీకరిస్తున్నది ఏమిటంటే 7 శాతం అతను సాగులోని తీసుకురాగలిగాడు. అదే విధంగా కరువు వలన పూర్తిగా తేలేక పోయారని ఒకవైపున చెప్పుకొంటూ రెండవవైపున దుర్వినియోగం అంటున్నారు. దుర్విని యోగం చేసి వుంటే చేస్తే విచారణ చేసి ఫలానా దుర్వినియోగం చేస్తారని చెప్పండి. అనవసరంగా ప్రజలకు ఉపయోగపడే ఒక సంస్థకు డబ్బు ఆపు చేశారు.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– అధ్యక్షా, ఇది కేవలం కేంద్ర ప్రభుత్వంనుంచి వచ్చిన ప్రత్యేక పథకం. ఆరోపణలు కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి వెళ్ళాయి. కేంద్ర ప్రభుత్వం మెదక్ జిల్లా పరిషత్‌ను ఈ స్కీమును పర్యవేక్షించవలసిందిగా ఆదేశాలు

ఇవ్వడం జరిగింది. తరువాత దానిని వెరిఫై చేయడం కోసం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి జాయింట్ సెక్రటరీ విచారణ చేయడం కోసం 1998వ సంవత్సరం ఏప్రిల్ నెలలో వచ్చారు. వారు విచారణ చేసిన తరువాత మరల మేము ఆదేశాలు ఇచ్చేంతవరకు రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ డబ్బును రిలీజ్ చేయవద్దని స్పష్టంగా చెప్పడం జరిగింది. దానిపైన రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ కమీషనర్, రూరల్ డెవలప్‌మెంట్ కూడా ఒకసారి విచారణ చేసి రిపోర్టు కూడా పంపించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవాలి. వారు రిలీజ్ చేయమని అంటే డబ్బు రిలీజ్ చేస్తాము.

10.40 ఉ. శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, వారు రిటన్‌గా యిచ్చారో, నోటి మాట ద్వారా చెప్పారో మంత్రిగారిని చెప్పమనండి.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:– జాయింట్ సెక్రటరీ, గవర్నమెంట్ ఆఫ ఇండియా, ఓరల్‌గా చెప్పడం జరిగింది. నివేదికను కేంద్రంలో డిపార్ట్‌మెంట్‌కు సబ్‌మిట్ చేసిన తరువాత, వారు ఒక నిర్ణయం తీసుకున్న తరువాత మేము గ్రాంట్ రిలీజ్ చేస్తాము.

### ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యత శాతం

6–

*6335– శ్రీమతి కె. ప్రతిభా భారతి (ఎచ్చర్ల), సర్వశ్రీ పి. చంద్రశేఖర్, జి. విజయ రామారావు (గజ్వేల్), శీతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి), శ్రీ ఎ. సుదర్శన్ (సూర్యాపేట):– పాఠశాల విద్యా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) దశాబ్దాల క్రితం తూర్పు ఆసియా ఆర్థిక వ్యవస్థలు సాధించిన ఆర్థిక పురోగతిని ప్రాథమిక విద్యా కార్యక్రమంలో వెనుకబడి వున్న కారణంగా భారతదేశం సాధించ లేదని విద్యా కార్యక్రమంపై ప్రపంచ బ్యాంకువారి ఇటీవలి నివేదిక పేర్కొన్నదా;

(ఆ) అఖిలభారత సగటు 52.1% ఉండగా ఆంధ్రప్రదేశ్ సగటు 44.1% గానే వున్నందున అక్షరాస్యతా శాతం విషయంలో అఖిలభారత సగటుకంటే ఆంధ్రప్రదేశ్ వెనుకబడి వున్నదా;

(ఇ) అయినచో, ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొన్నట్లుగా ఆర్థిక పురోగతిని సాధించడానికి ఆంధ్రప్రదేశ్ అక్షరాస్యతా శాతాన్ని ఆ స్థాయికి పెంచేందుకు గాను ఏదైనా వ్యూహాన్ని రూపొందించారా?

పాఠశాల విద్యా శాఖమంత్రి (శ్రీ కె.ఇ. ప్రభాకరరావు):– (అ) అవునండీ. ప్రభుత్వం, ప్రాథమిక విద్యను అభివృద్ధిపరచేందుకు కేంద్ర ప్రభుత్వ సహాయంతో

ఆపరేషన్ బ్లాకుబోర్డు, మధ్యాహ్న భోజనం, బాలలకు ఉచితంగా పాఠ్యపుస్తకాల సరఫరా నుండి అనేక పథకాలను ప్రవేశపెట్టింది. అంతేకాకుండా, రాష్ట్రంలో 10వ ఆర్థిక సంఘం క్రింద ప్రాథమిక, ఉన్నత ప్రాథమిక పాఠశాలలకు భవనాలు, మంచినీరు, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సౌకర్యాలను సమకూరుస్తున్నది.

(ఆ) అవునండీ. అఖిలభారత అక్షరాస్యతా సగటు శాతం 52.21 శాతంగా ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యత శాతం 44.09 శాతంగా ఉన్నందున, ఆంధ్రప్రదేశ్ అఖిల భారత అక్షరాస్యతా శాతంలో వెనుకబడి ఉన్న విషయం వాస్తవమే.

(ఇ) 9వ పంచవర్ష ప్రణాళికలో రూ. 15151.00 లక్షల అంచనా వ్యయంతో 15 నుంచి 35 సంవత్సరాల వయోవర్గపు 77.40 లక్షల నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. వారిని వాలంటీర్లుగా పనిచేస్తున్న విద్యావంతులైన యువకులద్వారా సంపూర్ణ అక్షరాస్యతా ఉద్యమం క్రిందకు తీసుకురావాలనేది లక్ష్యం. అంతేకాకుండా, ఆ తరువాత వారి అక్షరాస్యతా నైపుణ్యాన్ని అక్షరాస్యతా అనంతర కార్యక్రమం, నిరంతర విద్యా కార్యక్రమాల ద్వారా పటిష్టపరచడం జరుగుతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, దీని మీద ఒక సూచన చేయదలచుకున్నాను. ఇల్లిటరసీ పైన మనం కాన్‌సెంట్రేట్ చేయవలసిన అవసరం వుంది. ఇప్పుడు ఎక్కువ టైము లేదు కనుక షార్ట్ డిస్కషన్ క్రిందనో, హాఫ్ యాన్ అవర్ డిస్కషన్ క్రిందనో తీసుకొని డిస్కస్ చేస్తే ప్లాన్ ఆఫ్ యాక్షన్ చేయడానికి అవకాశం వుంటుంది. ఈ క్వశ్చన్‌లోకి పోస్ట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- వుయ్ విల్ డిస్కస్ యిన్ ది బి.ఎ.సి. క్వశ్చన్ నెం. 6335 పోస్ట్‌పోన్డ్.

## ఆదిలాబాద్ జిల్లాలో గుడిహత్నూర్ వాగుపై ఆనకట్ట

7-

*2648- డా॥ జి. విజయరామారావు:- చిన్నతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆదిలాబాద్ జిల్లా, గుడిహత్నూర్ మండలంలో 100 ఎకరాల భూమిని సాగు చేయుటకు గుడిహత్నూర్ వాగుపై ఆనకట్ట వున్నదా;

(ఆ) ఆ ప్రాజెక్టు నీటి పారుదల కాలువల మరమ్మత్తుల పేరుతో ప్రతి యేటా వ్యయాన్ని నమోదు చేస్తున్నప్పటికీ, గత 20 సంవత్సరాలుగా ఒక గుంట భూమికి కూడా నీరు సరఫరా కాని విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, సాగుకు నీరు సరఫరా చేయకుండా నిధుల దుర్వినియోగం కావడానికి బాధ్యులైన వ్యక్తులెవరు?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- (అ) అవునండి.

(ఆ) లేదండి. టెండర్లను కోరిన తరువాత మాత్రమే, కాంట్రాక్టరు ద్వారా కాలువను త్రవ్వడానికి, ప్రధాన గోడను నిర్మించడానికి 1989 లో నిధులను ఖర్చు చేయడ మయింది. అయినప్పటికీ, ఆ భూములు లోతైన బి.సి. నేలలు అయినందున, ఆయకట్టు క్రింద వున్న రైతులు, వరిని కాకుండా ప్రత్తిని పండించడానికి అలవాటుపడ్డారు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

డాక్టర్ కె. విజయరామారావు:- అధ్యక్షా, గుడిహత్నూరు వాగుపై 1989కి ముందే ప్రాజెక్టును నిర్మించడం జరిగింది. 1989 తరువాత కూడా సాగునీటి కాలువ మరమ్మత్తుల పేరుతో, మెయిన్‌టెనెన్స్‌కొరకు నిధులను కేటాయించడం జరుగుతోంది. అయితే ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయిన తరువాత ఇప్పటివరకు ఆ ప్రాజెక్టు క్రింద ఒక్క గుంట భూమిని కూడా సాగు చేయడం జరుగలేదు. ఇప్పటివరకు ఆ ప్రాజెక్టు నీటిని వ్యవసాయంకొరకు, సాగుకొరకు వాడుకొని పరిస్థితి వుంది. అటువంటప్పుడు గుడిహత్నూరులో ఈ ప్రాజెక్టును తీసుకురావడంలోని అంతర్యం ఏమిటి? వివిధ జిల్లాలలో, ఎక్కడయితే సాగునీరు లభించడం లేదో అటువంటి ప్రదేశాలలో ప్రాజెక్టులు కావాలని అడుగుతే అక్కడ డబ్బు లభించడం లేదు. కానీ యిక్కడ వృధాగా ఎందుకు ప్రాజెక్టును నిర్మించారు? ఎందుకు ఆ నీటిని ఉపయోగించడం లేదు? ఎందుకు ప్రతి సంవత్సరం మెయిన్‌టెనెన్స్ పేరుతో డబ్బు కేటాయించడం జరుగుతోంది? మంత్రిగారిని వివరణ యివ్వవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- అధ్యక్షా, ఈ వాగుకు ఆనకట్ట నిర్మాణం 1978లో జరిగింది. 150 ఎకరాల భూమికి నీరు అందించే ఉద్దేశ్యంతో అప్పుడు ఆనకట్టను నిర్మించడం జరిగింది. ఈ ప్రాజెక్టుకు డబ్బు వృధాగా ఖర్చు చేసినట్లుగా గౌరవ సభ్యునికి అపోహలు వున్నాయి. 1989 లో రూ. 24 వేల 558 మాత్రం దానికి ఖర్చు చేయడం జరిగింది. ప్రస్తుతం దానికి రైతులలో వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ ఫార్మ్ చేయలేదు. తక్షణమే వాటర్ యూజర్స్ అసోసియేషన్ ఫార్మ్ చేయించి, కావలసిన మరమ్మత్తులు చేపట్టి, అక్కడ వుండే రైతులకు కావలసిన నీరు వచ్చే విధంగా చేస్తామని తెలియచేస్తున్నాను.

## ఇంటి పన్ను బకాయిలపై వడ్డీ విధింపు

8-

*7299-(బి)- సర్వశ్రీ ఎం. కోదండరెడ్డి, పి. జనార్ధన్‌రెడ్డి, డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పురపాలకశాఖ అధికారులు ఇంటి పన్ను బకాయిలపై వడ్డీని విధిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) జంటనగరాలలో 1997 నుండి రూ. 10,000/- కు పైగా వున్న ఇంటి పన్ను బకాయిల వివరాలెవ్వి;

(ఇ) ప్రతి సంవత్సరం ఇంటి పన్ను ద్వారా లభిస్తున్న మొత్తం ఆదాయమెంత?

మునిసిపల్ పరిపాలన శాఖమంత్రి (శ్రీ బి. సత్యనారాయణమూర్తి) :- (అ) అవునండి.

(ఆ) 2944 అసెస్‌మెంట్లనుండి ఇంటిపన్ను బకాయిల క్రింద రూ. 12.31 కోట్ల మొత్తం రావలసి ఉన్నది.

(ఇ) గత రెండు సంవత్సరాలలో అంటే, 1995-96, 1996-97 లలో వసూలు అయిన ఇంటిపన్ను వరుసగా రూ. 36.39, రూ. 46.88 కోట్లు.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. దీనికి కొంత సమయం ఇవ్వవలసిందిగా తమతో మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- సప్లిమెంటరీస్ బై వన్ మెంబర్ ఓన్లీ.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, పాత బకాయిల పైన వడ్డీ వసూలు చేస్తున్నారా అనేది నా మొదటి ప్రశ్న. మంత్రిగారు 'ఔను' అని ఒప్పుకున్నారు. మునిసిపల్ కార్పొరేషన్ ఏ చట్టం ప్రకారం వడ్డీ వసూలు చేస్తోంది? నేను ఎవిడెన్స్ కూడా చూపుతాను. రవీంద్ర కుమార్, జవహర్‌నగర్, ఇంటి నెంబరు 1-1-379/52, వీరినుండి రూ. 972 ప్రాపర్టీ ట్యాక్స్. రూ. 78 అదనంగా ఎల్.సి. లేట్ ఛార్జ్ - వసూలు చేశారు. ఈ రకంగా ఏ చట్ట ప్రకారం వసూలుచేస్తున్నారు? జంటనగరాలలో రూ. 10 వేలకు పైన బకాయిలు వున్న వారి వివరాలను నేను అడిగాను. మంత్రిగారు వివరాలు చెప్పకుండా మొత్తం బకాయిలు రూ. 12.31 కోట్లు వున్నట్లు చెప్పారు. అధ్యక్షా, తమరు కూడా మునిసిపల్ శాఖామంత్రిగా పనిచేసినందున తమకు గుర్తు చేస్తున్నాను. 1992 లో, రూ. 4 కోట్ల పైచిలుకు బకాయిలు వున్నట్లుగా యిదే శాసనసభలో సవివరమైన లిస్టును పెట్టడం జరిగింది. 1992 నుండి యిప్పటివరకు రూ. 8 కోట్ల బకాయిలు అదనంగా పెరగడం జరిగింది. ఈ బకాయిలు ఎగ్గొట్టిన వారిలో చాలా, చాలా పెద్ద మనుషులు వున్నారు. అందువల్ల వివరాలను సభముందు పెట్టవలసిందిగా అడుగుతూ రూ. 12.31 కోట్లు బకాయిలు వున్నట్లుగా చెప్పారు. పెద్ద మనుషులు ఎవరయితే పెద్ద మొత్తంలో బకాయిలు వున్నారో, కోట్ల రూపాయల బకాయిలు వున్నారో, వారి పేర్లు శాసనసభలో రాకుండా వారి కొమ్ము కాస్తున్నారు. అధ్యక్షా, నేను మనవిచేస్తున్నాను. ఇదే శాసన సభలో ఎవరెవరు బకాయిలు వున్నది వారి పేర్లతో సహా లిస్టు యివ్వవలసిందిగా తమద్వారా

కోరుతున్నాను. ఏ చట్టం ప్రకారం ఎల్.సి. వసూలు చేస్తున్నారనేది చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఏ చట్టప్రకారం వసూలుచేస్తున్నారని అడిగారు. యాక్టు 3/94 అనే యాక్టును అమెండ్ చేయడం జరిగింది. ప్రాపర్టీ ట్యాక్సును కట్టకపోతే 2 శాతం వడ్డీ వసూలు చేయాలని 3/94 యాక్టులో చెప్పడం జరిగింది. ఎల్.సి. అంటే లైబ్రరీ సెస్. రూ. 10 వేలకు పైన బకాయిలు వున్న ఇంటి పన్ను వివరాలు వారు అడిగారు. రూ. 12.31 కోట్లు అని జవాబు చెప్పడం జరిగింది. రూ. 10 వేలకు పైన బకాయిలు వున్నవారు 2944 మంది, రూ. 10 వేలకు లోపు బకాయిలు వున్నవారు 6990 మంది వరకు వున్నారు. అంత పెద్ద లిస్టు సబ్‌మిట్ చేయడం కష్టం. కావాలంటే వారికి ప్రత్యేకంగా లిస్టు పంపుతాను.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- రూ. 10 వేలకు పైన బకాయిలు వున్న వారి లిస్టు హౌస్‌లో పెట్టడం కష్టమైన పనా? మేము ప్రశ్నను ఎప్పుడో వేయడం జరిగింది. హైదరాబాదులో పన్నుల బకాయిలను సరిగా వసూలు చేయడం లేదు. అందువల్లనే సివిక్ ఎమినిటీస్ సరిగా అమలుకావడం లేదు. రోడ్ల పనులు కూడా సరిగా జరగడం లేదు. పెద్ద పెద్దవారిని దాచిపెడుతున్నారు. ప్రభుత్వం పేద వారి నుండి ఎల్.సి. కూడా వసూలు చేయడం జరుగుతోంది. పెద్దవారిని దాచిపెట్టడానికి కారణం ఏమిటి?

మిస్టర్ స్పీకర్:- సెషన్స్ ముగిసే లోపల లిస్టును హౌస్‌లో పెట్టండి.

శ్రీ బి. సత్యనారాయణమూర్తి:- ఇస్తాము అధ్యక్షా.

### రంగారెడ్డి జిల్లా ముఖ్య కేంద్రంగా వికారాబాద్

9-

*7414- సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), పి. రామస్వామి (మహరాజ్‌గంజ్):- రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వికారాబాద్‌ను రంగారెడ్డి జిల్లా ముఖ్య కేంద్రంగా చేస్తామని 1989 లో అప్పటి ముఖ్యమంత్రి ప్రకటించిన / హామీ ఇచ్చిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఈ విషయంలో సాధించిన పురోగతి ఏమి;

(ఇ) రంగారెడ్డి జిల్లాను విభజించాలను ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఈ) అయినచో, అందుకు సంబంధించిన వివరములెవ్వి?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్):- (అ) మహాశయా, ప్రభుత్వంవద్ద అటువంటి ప్రతిపాదనలు ఏవీ పెండింగులో లేవు.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) లేదండీ.

(ఈ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, రంగారెడ్డి జిల్లా 1978 లో ఏర్పడింది. ఆరోజు నుంచి ఈరోజు వరకు ఈ జిల్లా కేంద్రం హైదరాబాదులోనే కొనసాగుతోంది. 1989 లో, శ్రీ చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు గచ్చిబౌలిలో రంగారెడ్డి జిల్లా కేంద్రం ఏర్పాటు చేస్తామని అన్న విషయం వాస్తవమా? రంగారెడ్డి జిల్లా కేంద్రాన్ని వికారాబాదులో ఏర్పాటు చేయాలని దశాబ్దాలుగా మెమోరాండం ద్వారా, విజ్ఞప్తుల ద్వారా ప్రజలు కోరుతున్నారు. నిరాహారదీక్షలు, పోరాటాలు కూడా చేయడం జరిగింది. ప్రభుత్వం వికారాబాదును కేంద్రంగా నిర్ణయిస్తుందా? లేక గచ్చిబౌలిని కేంద్రంగా తీసుకుంటుందా? స్పష్టమైన సమాధానం చెప్పవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రంగారెడ్డి జిల్లా నైసర్గికంగా గుండ్రంగా వుంది. రంగారెడ్డి జిల్లాను విభజించే ప్రతిపాదన ఏదయినా వుందా? మేడ్చల్‌ను మెదక్ జిల్లాలో, మలక్‌పేట నియోజకవర్గంలోని 42 గ్రామాలను నల్గొండ జిల్లాలో కలపాలనే ప్రతిపాదన ఏదయినా వుందా? మహబూబ్‌నగర్ జిల్లాలోని కొడంగల్, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లాలో కలిపే యోచన వుందా? మెదక్ జిల్లాలో జహీరాబాద్, సదాశివపేట కలిపే ప్రతిపాదన ప్రభుత్వం ముందు వుందా? గౌరవ ముఖ్యమంత్రిగారు జిల్లాలను పునర్నిర్మాణం చేస్తామని అప్పుడప్పుడు చెబుతున్నారు అందువల్ల అడుగుతున్నాను. ప్రజలు కోరిన విధంగా రెంగారెడ్డి జిల్లా కేంద్రంగా వికారాబాద్‌ను తీసుకోవాలనే ప్రతిపాదనను ప్రభుత్వం అంగీకరిస్తుందా?

10.50 ని. శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, బద్దం బాల్‌రెడ్డిగారికి అటువంటి ఆలోచనలు ఎందుకు వచ్చాయో నాకు అర్థం కావడం లేదు. మేడ్చల్‌ను తీసుకొని వెళ్లి మెదక్ జిల్లాలో కలుపమని, లేకపోతే ఇబ్రహీంపట్నం తీసుకొని నల్గొండ జిల్లాలో కలుప మని అంటున్నారు. మొత్తానికి రంగారెడ్డి జిల్లా స్వరూపం ఏదీ లేకుండా, జిల్లాను మూసివేసే విధంగా ఆలోచన ఆయనకు వచ్చింది కాని మాకెవరికీ లేదు. ..

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మాకు రాలేదు. ప్రజలకు వచ్చిన ఆలోచనను మీకు చెపుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- ఎవరికీ రాలేదు. ఆయనే ఈ ప్రశ్న వేసి రంగారెడ్డి జిల్లా స్వరూపాన్ని మార్చడానికి ప్రయత్నం చేస్తున్నారు. యాజ్ ఇట్ యీజ్‌గా ప్రజలందరూ

ప్రస్తుత స్వరూపాన్నే కోరుకుంటున్నారు. జిల్లా కార్యాలయాలన్నీ హైదరాబాద్‌లోనే ఉన్నాయన్నది వాస్తవం. దానివల్ల కొన్ని సమస్యలు వస్తున్నాయన్నది కూడా వాస్తవమే. ఎందుకంటే అన్ని ఆఫీసులు ఒకే దగ్గర లేవు. ఒకే సముదాయంలో ఉంటే ఈ సమస్యలు రావని ముందు నుండి ప్రభుత్వానికి ఆలోచన ఉంది. దానితో గచ్చిబౌలీని జిల్లా కేంద్రంగా చేయాలనే ఉద్దేశ్యంతో ఒక బిల్డింగ్ కట్టడం జరిగింది. అయితే అది జిల్లాకు ఒక కార్నర్‌లో ఉండటంలో జిల్లా అంతా దానిని వ్యతిరేకించారు. దానితో ఇప్పుడు మళ్ళీ గౌరవ ముఖ్యమంత్రిగారు జిల్లా కార్యాలయాన్నీ ఒకే కాంప్లెక్స్‌లో ఏర్పాటుచేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. అతి తొందరలోనే ఒక కాంప్లెక్స్‌ను కట్టి అందరికీ కన్వీనెంట్‌గా ఉండేటట్లు చేస్తామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- గచ్చిబౌలీని జిల్లా కేంద్రంగా చేయాలనే ఆలోచనతో గత ప్రభుత్వం అక్కడ ఒక కాంప్లెక్స్‌ను కట్టడం జరిగింది. అయితే ఆ బిల్డింగ్‌ను అమ్మివేసి నట్లుగా ప్రభుత్వం తెలుపుతున్నది. ఎందుకు అలా ఛేస్తున్నారు? మీకు చిత్తశుద్ధి ఉంటే రంగారెడ్డి జిల్లా కార్యాలయాలన్నీ ఒకే దగ్గర ఏర్పాటుచేసే విధంగా కాంప్లెక్స్ ఎక్కడ, ఎప్పుడు కడతారు? తరువాత వికారాబాద్ లేదా హైదరాబాద్‌ను రంగారెడ్డి జిల్లా కేంద్రంగా చేస్తారా చెప్పండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గచ్చిబౌలీలో కట్టినటువంటి బిల్డింగ్ ఎవరికీ అమ్మలేదు. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీకొరకు ఆ బిల్డింగ్ బాగుంటుంది అనే ఉద్దేశ్యంతో ఇచ్చాం. దానికి ఆల్టర్‌నేటివ్‌గా హైదరాబాద్‌లోనే అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఒక ప్రాపర్ ప్లేస్ కోసం చూస్తున్నాం. అతి తొందరలోనే దాని గురించి నిర్ణయం తీసుకొని చర్యలు తీసుకొంటాం. ఇటీవలనే రంగారెడ్డి జిల్లా కోర్టుకొరకు సరూర్‌నగర్ దగ్గర షీప్ అండ్ పౌల్ట్రీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన స్థలంలో శంకుస్థాపన కూడ చేయడం జరిగింది.

**ఎల్.బి. నగర్ నుండి వనస్థలిపురం వరకుగల రోడ్డును వెడల్పు చేయుట**

10-

*7300-(డబ్ల్యు)-సర్వశ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట), జి. విజయరామారావు, పి. రాములు (అచ్చంపేట):- రోడ్లు, భవనాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 9వ నెం. జాతీయ రహదారి (విజయవాడ జాతీయ రహదారి) పై ఎల్.బి. నగర్ నుండి వనస్థలిపురం వరకు చేసిన రోడ్డు వెడల్పు పనులు నాసిరకంగా వున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుపై తీసుకున్న చర్య ఏమి?

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:- (అ) లేదండీ.

(అ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి:- అధ్యక్షా, విజయవాడ జాతీయ రహదారి విషయంలో ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, దానిని ఒక మోడల్ రోడ్‌గా డెవలప్ చేయాలనే ఉద్దేశ్యంతో ఫోర్ లేన్ రోడ్ వేయించడానికి చర్యలు తీసుకొన్నారు. ఈ మధ్యకాలంలో హైదరాబాద్ నగరంలో ముఖ్యమంత్రి తిరుగుతున్నప్పుడు ఎల్.బి. నగర్ దగ్గర గల చౌరస్తా యొక్క ఇంపార్టెన్స్‌ను చూడటం జరిగింది. ఆ రోడ్డు వేసి రెండు నెలలు అయినా కాకుముందే రోడ్డు కొట్టుకొనిపోయే పరిస్థితి అక్కడుంది. ఆ రోడ్డు అంతా అస్తవ్యస్తంగా ఉంది. ఇప్పటికిప్పుడు అక్కడకు వెళ్ళి చూస్తే అర్థం అవుతుంది. దయచేసి మంత్రిగారు దీనిమీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, వెంటనే ఒక కమిటీని ఏర్పాటుచేసి, పరిశీలింప చేస్తే తెలుస్తుందని మనవిచేసుకొంటున్నాను.

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:- అధ్యక్షా, ఈ పనిని ఫిబ్రవరి, 1998 లో పూర్తి చేయడం జరిగింది. పని పూర్తి అయిన తరువాత క్వాలిటీ కంట్రోల్ వారు కూడ విజిట్ చేశారు. వాళ్ళు కూడా సర్టిఫికేట్ ఇచ్చారు. అబ్జర్వేషన్ పీరియడ్ ఇంకా పూర్తికాలేదు. అబ్జర్వేషన్ పీరియడ్ లోపల ఎక్కడయినా క్వాలిటీలో డిఫెక్ట్స్ వస్తే, మళ్ళీ కంట్రాక్టరుతో రోడ్డు వేయించడం జరుగుతుంది. అంతేకాకుండా నాసిరకం పనులు జరిగాయని తెలిస్తే, సంబంధిత ఇంజనీర్ల మీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి:- మీరు వెంటనే ఒక కమిటీని వేసి పరిశీలన జరిపిస్తే రోడ్డు పరిస్థితి తెలుస్తుంది. చాల సంవత్సరాల తరువాత ఆ రోడ్డు గురించి నిధులు ఇవ్వడం జరిగింది. వైడనింగ్ చేస్తున్న రోడ్డు అది. ఎంతో ప్రాముఖ్యత ఉన్న రోడ్డు అది. మీరు వెంటనే ఒక కమిటీ వేసి దానిని పరిశీలన చేయించాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:- అధ్యక్షా, రోడ్డు ఎక్కడికి పోదు. అక్కడే ఉంటుంది. కాబట్టి క్వాలిటీ కంట్రోల్ వాళ్ళను మళ్ళీ వెళ్ళి విజిట్ చేయమని చెపుతాను. పనుల్లో లోపాలుంటే ఇంజనీర్ల మీద చర్య తీసుకోవడం జరుగుతుంది. నిజంగా నాసిరకంగా రోడ్డు వేసినట్లయితే అదే కంట్రాక్టరుతో రెక్టిఫై చేయించడం జరుగుతుంది....

(సి.పి.ఎం. పార్టీకి చెందిన సభ్యులనుండి అంతరాయం)

Mr. Speaker:- This is Questionn Hour. Only single supplementary.... Put a separate question, if you want.

శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యుల్ని వెళ్ళి ఆ రోడ్డును విజిట్ చేయమనండి. మాకు అభ్యంతరం లేదు. అవకతవకలు జరిగితే రెక్టిఫై చేయిస్తాను. విజిలెన్స్ అక్కర్లేదు. మా దగ్గర క్వాలిటీ కంట్రోల్ యూనిట్ ఉంది. వాళ్ళను కూడా పంపిస్తాను. వాళ్ళతోబాటు మన గౌరవ సభ్యులు వెళ్ళి విజిట్ చేయవచ్చు.

## ప్రకటన

## ప్యానల్ ఛైర్మన్ నియామకం గురించి

Mr. Speaker:- I am to announce to the House that I have nominated the following members to be on the panel of Chairmen for the Fourteenth Session:

1. Smt. K. Prathibha Bharathi
2. Sri P. Chandrasekhar
3. Dr. Abdul Rehman S.
4. Sri D.S. Redya Naik and
5. Sri D. Rajagopal.

I advise the panel Chairmen to restrain themselves from giving rulings. The point of ruling, if any, should be reserved for consideration by the Speaker.

## సంతాప తీర్మానములు

### (1) మాజీ శాసనసభ్యులు శ్రీ అలుగు చిత్తరంజన్‌గారి మృతిపట్ల

11.00 ఉ.

మిస్టర్ స్పీకర్:- "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ అలుగు చిత్తరంజన్ గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది".

శ్రీ అలుగు చిత్తరంజన్‌గారు 1985-89 సంవత్సరాలలో ఆచంట నియోజకవర్గానికి శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజకవర్గ ప్రజల అభివృద్ధికై ఎంతో కృషి చేశారు. వీరు 1998 మే 28వ తేదీన మరణించారు. వీరి వయస్సు 44 సంవత్సరాలు.

### (2) మాజీ శాసనసభ్యులు శ్రీ ముర్ల ఎర్రయ్యరెడ్డిగారి మృతిపట్ల

మిస్టర్ స్పీకర్:- "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ ముర్ల ఎర్రయ్యరెడ్డిగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది."

శ్రీ ముర్ల ఎర్రయ్యరెడ్డిగారు 1978 మరియు 1983 సంవత్సరాలలో జరిగిన ఎన్నికలలో భద్రాచలం నియోజకవర్గంనుండి శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. వీరు జీడిగుప్ప పంచాయతీ సమితి అధ్యక్షునిగా కూడా ఉన్నారు. వీరు తన నియోజకవర్గ అభివృద్ధికొరకై కృషి చేశారు. వీరి వయస్సు 58 సంవత్సరాలు.

(3) మాజీ శాసనసభ్యులు శ్రీ తరిమెల రామచంద్రారెడ్డిగారి మృతిపట్ల

మిస్టర్ స్పీకర్:- "ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ్యులు శ్రీ తరిమెల రామచంద్రా రెడిగారి మృతిపట్ల ఈ సభ తీవ్రసంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది."

శ్రీ తరిమెల రామచంద్రారెడ్డిగారు 1955-62 సంవత్సరాలలో పుట్లూరు నియోజక వర్గంనుండి శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. వీరు 1964-70 సంవత్సరాలలో జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా కూడా ఉన్నారు. 1982 సంవత్సరంలో ఎం.ఎల్.సి.గా ఎన్నికయ్యారు. వీరు అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు. వీరు శాసనసభ చర్చలలో చాలా ఆసక్తిగా పాల్గొనే వారు.

వీరు 1998, జూలై 5వ తేదీన మరణించారు. వీరి వయస్సు 84 సంవత్సరాలు.

(4) మాజీ శాసనసభ్యులు శ్రీ ఎలిపెద్ది వెంకట కృష్ణారావుగారి మృతిపట్ల

మిస్టర్ స్పీకర్:- "ఒకప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర మరియు ఆంధ్ర రాష్ట్ర మాజీ శాసనసభ్యులు శ్రీ ఎలిపెద్ది వెంకట కృష్ణారావుగారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది."

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ ఎలిపెద్ది వెంకట కృష్ణారావుగారు 1952-55 సం.లలో భద్రాచలం నియోజకవర్గంనుండి శాసనసభ్యునిగా ప్రాతినిధ్యంవహించారు. వీరు జిల్లా సమితి సభ్యునిగాను మరియు ఉపాధ్యక్షునిగా కూడా ఉన్నారు. వీరు స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు మరియు ఏజన్సీ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 1998 ఏప్రిల్ 22వ తేదీన మరణించారు. వీరి వయస్సు 95 సంవత్సరాలు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు పాటు మౌనం పాటిద్దాం.
(సభ్యులంతా లేచి రెండు నిముషాలపాటు మౌనం పాటించారు)

Mr. Speaker:- All the papers are deemed to have been laid on the Table of the House.

సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the National Academy of Legal Studies and Research Ordinance, 1998 (A.P. Ordinance No. 3 of 1998), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India, and

2. A copy of the Andhra Pradesh Municipalities (Amendment) Ordinance, 1998 (A.P. Ordinance No. 4 of 1998), as required under Clause 2(a) of Article 213 of the Constitution of India.

## ప్రభుత్వ బిల్లు

## 1998, ఆంధ్రప్రదేశ్ అస్సైన్డ్ భూముల (బదలాయింపు నిషేధం) (సవరణ) బిల్లు

Sri T. Devender Goud:- Sir, with your permission, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Asigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 1998."

Mr. Speaker:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Assigned Lnds (Prohibition of Transfers) (Amendment) Bill, 1998."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

Mr. Speaker:- The House is adjourned to meet again at 9.00 a.m. on Friday, the 17th July, 1998.

(The House then adjourned at 11.03 a.m. to meet again at 9.00 a.m. on Friday, the 17th July. 1998).

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."